Volume VII - Issue I
Jan 2024

UESI

తెలంగాణ

# విద్యార్థి వెలుగు



## కొత్త ఏడాదికి సరికొత్త ఆరంభాన్ని ఇవ్వు

# ఆశీర్వాదకరంగా నూతన సంవత్సరం

ఎవరైన క్రొత్త సంవత్సరంలోకి అడుగుపెడుతున్నప్పుడు, క్రొత్త ఉత్సాహంతో క్రొత్త తీర్మానాలను చేస్తారు. అలాగే, మనం కూడా క్రొత్త ఏడాదిలో నూతనోత్సాహంతో నూతన తీర్మానాలతో ముందుకు వెళ్ళదాం. ఆయన గూర్చిన జ్ఞానంతో, పరిశుద్ధతలో, ఆయనను ఆరాధించే విషయంలో ఎదుగుదాం. క్రొత్త అలవాట్లను అవలంభించడం, వాటిని ప్రతిరోజూ శ్రద్ధగా పాటించడం ద్వారా మనలో ఆధ్యాత్మికతను వృద్ధి చేసుకోవడమే కాకుండా మానావత్వాన్ని కలిగి నడుచుకోవచ్చు. దానిలో భాగంగా తప్పక కలిగి యుండవలసిన కొన్ని అలవాట్లను గమనిద్దాం.

**ఆరాధించడం:** ఆరాధన అనేది దేవుని పట్ల మనం కనపరిచే కృతజ్ఞత. ప్రతిరోజు నిద్రబోయే ముందు ప్రభువును ఆ రోజు ఆరాధించడానికి 3-5 కారణాలు తలంచుకొని కృతజ్ఞతతో దినం ముగించడం ద్వారా దేవుని ఆరాధించడంలో ఎదుగుతాం.

"... ఆయనే మనలను పుట్టించెను
మనము ఆయన వారము
మనము ఆయన ప్రజలము
ఆయన మేపు గొఱ్ఱెలము
కృతజ్ఞతార్పణలు చెల్లించుచు
ఆయన గుమ్మములలో ప్రవేశించుడి..."
(క్రీర్తన 100:3-4)

**క్షమించడం:** క్రొత్త సంవత్సరంలో నూతనత్వం అనుభవించాలంటే మనం క్షమించడం నేర్చుకోవాలి. గత సంవత్సరాలలో మనకు కలిగిన గాయాలు, అవమానాలు దేవునికి అప్పగించి మనకు దేవుడిచ్చిన బాధ్యతలు, లక్ష్యం వైపు దృష్టి సారించాలి. క్షమించకుండా చాపకింద తుడిచిన చెత్తలాగా ఉంచుకుంటే ఆత్మీయ నూతనత్వం హృదయంలోకి రాదు. బదులుగా, మన భారాలను దేవుని ముందుంచి ఆయనకు సమస్తం అప్పగించాలి.

"ఎవడైనను తనకు హానిచేసెనని యొకడనుకొనిన యెడల ఒకని నొకడు సహించుచు ఒకని నొకడు క్షమించుడి, ప్రభువు మిమ్మును క్షమించినలాగున మీరును క్షమించుడి. వీటన్నిటిపైన పరిపూర్ణతకు అనుబంధమైన ప్రేమను ధరించు కొనుడి. క్రీస్తు అనుగ్రహించు సమాధానము మీ హృదయములలో ఏలుచుండనియ్యుడి; ఇందుకొరకే మీరొక్క శరీరముగా పిలువబడితిరి మరియు కృతజ్ఞులైయుండుడి"
(కొలస్సీ 3:13-15).

**ప్రార్థించడం:** విశ్వాసాన్ని బలపరచుకోవడానికి మరొక మార్గం ప్రార్థన. నూతన సంవత్సరంలో మనం ప్రార్థించడంలో ఎదుగుదాం. "ఆయన పెందలకడ లేచి యింకను చాలా చీకటి యుండగానే బయలుదేరి, అరణ్య ప్రదేశమునకు వెళ్ళి, అక్కడ ప్రార్థన చేయుచుండెను" (మార్కు 1:35). యేసు ప్రభువు ఈ లోకంలో ఎల్లప్పుడు తండ్రితో సంభాషించేవాడు. మనం కూడా ప్రభువుతో మన విద్యార్థుల కోసం, పరిచర్య కోసం సంభాషించాలి. ఆయన మాటలకు అనుగుణంగా నడుచుకోవాలి.

ఇలా చేయడం ద్వారా ఈ సంవత్సరంలో మన జీవితాలు ఆశీర్వాదకరంగా మారుతాయి. దేవుడు అట్టి కృపను అనుగ్రహించును గాక!

అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు!

– దాసరి రాజేష్, స్టేట్ సెక్రటరీ

విద్యార్థి వెలుగు
UESI తెలంగాణ
Volume VII - Issue I, Jan 2024
A publication of the UESI Publication Trust, Telangana Branch

# విషయ సూచిక

| | |
|---|---|
| Start Afresh | 4 |
| Adaptability | 6 |
| స్నేహం | 10 |
| కర్షకుని హర్ష గీతం | 14 |
| జోనాథన్ మరియు శారా ఎడ్వర్డ్స్ | 16 |
| స్థిరమైన క్రైస్తవ జీవితం | 21 |
| కీలక అంశాలు గుర్తుంచుకోవడంలో జ్ఞాపక శక్తి ... దాని ప్రభావం | 25 |
| మీడియా మేనేజ్‌మెంట్ | 29 |

## EDITORIAL BOARD

Editor and Publisher:
Mr. Dasari Rajesh, Hyderabad

Managing Editor:
Mr. K. John Bhushanam, Hyderabad

Litt.Dept.Sec.: Mr.V Rajendra Prasad, Hyderabad

**Members:**
Mrs. P. Ruth Vinay, Rangareddy
Mr. S. Simon, Hyderabad
Mrs. P. Raja Kumari, Hyderabad

## UESI-TS Account Details

Name - UESI-TS
Bank - State Bank of India
A/C No - **35233350086**
Branch - Bowrampet
IFSC code - SBIN0020437
Kindly inform the office after depositing amount Ph. 7386598974

## VV & LITERATURE Account Details

Name - UESI PUBLICATION TRUST
Bank - Canara Bank
A/C No - **0624101037187**
Branch - East Maredpally, Secunderabad
IFSC code - CNRB0000624
Kindly inform the office after depositing amount Ph. 8985482388

**Note:This account is only for VV & Literature purchases**

**FEBRUARY THEME: LOVE IN ACTION**

రచనపై ఆసక్తి కలిగిన వారు తమ వ్యాసములు, కథలు, కవితలు ప్రతి నెల **10వ తారీఖు లోపల** editorvv2018@gmail.com కు పంపించగలరు.

## పాఠకుల స్పందన ...

ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు మనవి. ప్రతినెల వివిలో వచ్చే ఆర్టికల్స్ మీద మీ సూచనలను, నేర్చుకున్న విషయాలు **పాఠకుల స్పందన ...** కు editorvv2018@gmail.com లేక 9491595765 (వాట్సాప్) ద్వారా పంపించగలరు

## A New Year Is Here

A new year is here,
a time to sigh . . .
and wish the old one
a fond good bye.

A time to put,
the past behind
for the new one
God has designed.

A New Year has come,
a fresh new start . . .
one to receive
with an open heart.


A time for God,
to reveal to us
why this one to Him
we must trust.

A new year is here,
a time to sing . . .
for all the wisdom
God will bring!

**- Deborah Ann Belka**

**SCAN THE QR CODE TO SUBSCRIBE VIDYARTHI VELUGU MAGAZINE**

NEW START



# START Afresh

## Imaginary Interview with Paul based on Phil 3: 12-14

**Vijay:** Dear Paul, I am Vijay, representing Telangana State (TS) graduates, and I would like to interview you to know your new year resolutions. Can we get started?

**Paul:** Well, Vijay! I believe this sharing will really help all of us. I'm glad to have this opportunity.

**Vijay:** To begin, could you share with us a bit about your background?

**Paul:** My background, indeed, has been a transformative one. Born as Saul of Tarsus, I was raised in a devout Jewish family, well-versed in the traditions and laws of our faith.

However, my life took an unexpected turn when I encountered the risen Christ on the road to Damascus. This encounter profoundly changed my perspective, leading me to embrace the teachings of Jesus and dedicate my life to spreading the gospel.

**Vijay:** Fascinating! How was your last year?

**Paul:** It went well, by the grace of our savior. I always lived by the principle, "To live is to Christ. To die is gain." If I live in my body, I always try to make it fruitful by serving others. I could impact many churches, mentor a few of our close associates in ministry, and preach Christ where he is not heard. Through all this, I am growing towards maturity.

**Vijay:** Wonderful! You are unstoppable. Do you, such an unparalleled minister walking in perfection, reflect on the new year and seasons?

**Paul:** Yes, I do reflect on the past, new year, and seasons. It keeps me in the right perspective.

**Vijay:** Please elaborate. Does Paul have to keep himself in the right perspective as the year changes?

**Paul:** Considering the great things God has done in and through me, many people assume that I have achieved perfection. I have experienced much suffering for the sake of Christ. Having an ambition to preach Christ where he is not heard, I have traveled to all known places and proclaimed Christ. I have counted many things as loss, which are highly regarded in this world, in order to know and gain Christ. So, in terms of suffering, service, and sacrifice, I have made tremendous progress. But I don't consider that I have done "my best and completed everything." I don't let complacency creep in.

**Vijay:** Yes, I understand. In spite of your great achievements, you are not going to retire and rest.

**Paul:** Yes. Measuring our achievements and constantly talking about them may make us a monument. Our failures may laugh at us, threaten us, and halt our progress. I wish every believer to overcome these two tendencies. God is ready to forgive our failures and give us sufficient grace to move on.


**Vijay:** Wonderful! Please share some resolutions you made this year.

- "I will start afresh in this year, 2024." I will not dwell too much on the past to allow it to halt my progress. I will forget the past and anticipate the future. I will focus on "what the Lord expects me to become in my inner life, what is yet to be done for Christ, and what is yet unfinished in me and through me."
- I will set goals in line with the super goal "Knowing and Becoming Like Christ." Faith, love, and hope will grow by focusing on Christ in his word. This is the necessary and sufficient source for all these years and also for the year 2024. I will keep some SMART goals that will help me to know and experience Christ, like meditating or studying certain books of the Bible, reading particular literature, praying in a disciplined manner, and involving myself in the ministry of evangelism and edification.
- I will seek God's guidance in his Word through meditation or study for every minor or major step in my life. God will not give us blueprints of his plans for us, yet he will not keep us in confusion. We need to seek guidance for every step while walking.

  Suppose I have an opportunity to go to a new place. I will seek guidance through prayer, the Word, and fellowship. If Christ is honored and His cause is served, I will not hesitate to opt for a new job or go to an unreached place on transfer. If persecution or suffering is waiting for me, I can embrace it.

**Vijay:** Thank you, dear Paul. We TS graduates are blessed to listen to you. We all start afresh in this year 2024, set some goals towards maturity, and walk according to God's guidance.

**- N. Ch. V. Krishnamacharyulu,**
**Malkajgiri zone.**
**He works at BSNL.**



# Adaptability

Change is a normal part of life. If we look back at the past decade, we can see how many things have changed in technology, education, health, media, fashion, politics, and our lifestyles. But don't worry, because we have the ability to adapt to these changes.

## What is adaptability?

Adaptability means being able to change and adjust to new situations. According to Andrew J. Martin, it's not just about going with the flow and letting things happen to us. It starts with thinking about the situation and ends with taking deliberate actions. It's like having a growth mindset, where we understand how to adapt to change. And the best part is that anyone can learn to be adaptable through self-reflection, creative thinking, and practice.

## How to Adapt to Change

Change can be tough, but with these tips, you'll be able to adapt and handle it like a pro!

### 1. Be Curious

One of the best ways to adapt to change is to be curious. Ask lots of questions and take the time to wonder and explore before making judgments or decisions.

### 2. Have a backup plan

Don't get too attached to just one plan or strategy. Always have a Plan B (and even a Plan C) ready to go, just in case things don't go as expected.

### 3. Create support systems

Don't go through change alone. Look to mentors, friends, coaches, and others who can support you during times of change. Encourage them to do the same.

### 4. Understand your reactions

It's important to understand your own emotions and thoughts about change. By being clear about how you feel, you can communicate more effectively with others.

### 5. Try new things

Immerse yourself in new environments and situations. Join activities, meet new people, and try new things regularly. This will help you practice adapting to change and make it easier when it happens.

## Components of adaptability

There are three important components of adaptability that we're going to explore together.

### 1. Cognitive Flexibility

First up, we have cognitive flexibility. This means that people with cognitive flexibility can adjust their thoughts and thinking when things change. They're really good at using different thinking strategies and mental frameworks to plan, make decisions, and manage their day-to-day work. They can even hold multiple scenarios in their minds at once and know when it's time to make a change. It's like having a superpower for your brain!

### 2. Emotional Flexibility

Next, we have emotional flexibility. This is all about how we handle our emotions when things change. People with emotional flexibility are really good at managing both positive and negative emotions. They know that it's okay to feel different emotions during times of change, like sadness, frustration, or even anxiety. They're comfortable with the process of transitioning and can handle their own emotions as well as the emotions of others. It's like being a master of emotions!

### 3. Dispositional Flexibility

The last component of adaptability is dispositional flexibility. This is all about how we behave when things change. People with dispositional flexibility are able to alter their behavior in response to change.

They're optimistic, which means they see change as an opportunity rather than a threat or danger. But they're also realistic, which means they understand that change can be challenging. It's like having a positive mindset and being ready for anything!

So, there you have it, middle schoolers! Adaptability is made up of cognitive flexibility, emotional flexibility, and dispositional flexibility. By developing these three components, you'll be able to handle any changes that come your way. Remember, change can be a good thing, and with adaptability, you'll be ready to take on anything!

## Lessons from Paul

Did you know that being adaptable can help you in many areas of your life? By learning and practicing behaviors that boost your cognitive, emotional, and dispositional flexibility, you can become more adaptable and, in turn, help others to adapt. Let's take a look at how the apostle Paul adapted to changes in his life and what we can learn from him.

### 1. Adapting thoughts and thinking


One of the ways Paul adapted to changes was by adjusting his thoughts and thinking. He didn't hold on to old ideas or ways of doing things when faced with new situations. Instead, he was open-minded and willing to learn and grow. This flexibility in his thinking allowed him to navigate different circumstances and find solutions.

### 2. Managing Emotions

Another important aspect of adapting to change is managing our emotions. Paul was able to handle both positive and negative emotions in response to change. He didn't let his emotions control him; instead, he took control of his emotions. This emotional resilience helped him stay focused and make wise decisions, even in challenging situations.

### 3. Optimistic Behavior

Paul's behavior in response to change was also optimistic. He didn't let setbacks or difficulties bring him down. Instead, he remained hopeful and positive. This optimistic outlook allowed him to persevere and find opportunities even in the midst of adversity.



Just like Paul, we can learn to adapt to changes in our lives. By adjusting our thoughts and thinking, managing our emotions, and maintaining an optimistic attitude, we can become more adaptable and resilient. Remember, change is a part of life,

and by embracing it, we can grow and thrive.

## Finding strength in God

Have you ever noticed how some people handle change better than others? Meet Paul, a man who remained happy and optimistic no matter what changes came his way. How did he do it? Let's find out!

### 1. Paul's Positive Outlook

Paul didn't let changes in his life bring him down. Instead, he looked at them from a different perspective. He knew that even though things were changing, he could still find strength, knowledge, and wisdom from God to help him through.

### 2. Staying true to Christian virtues

Even though the world around him was changing, Paul didn't let it change who he was as a Christian. He held onto his values and virtues, not letting the changes compromise his faith.

### 3. Adapting Without Compromising

As Christians, it's important for us to adapt to the changes happening around us. However, we must be careful not to let those changes negatively impact our spiritual lives and virtues. We can learn from Paul's example and find a balance.

## Conclusion

In this new year 2024, God wants us to break new ground and seek Him. He is ready to help us adapt to change and start fresh. Just like a farmer plows the unplowed ground to prepare for a new beginning, we can seek God's guidance to navigate the changes in our lives.

**- Anil Mathangi**
Assistant professor of English
Vaagdevi Engineering College
Warangal.

✦✦✦✦✦✦✦✦

## జాబ్స్

**ఆయిల్ ఇండియా లిమిటెడ్లో గ్రేడ్-3, గ్రేడ్-5 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. అర్హులైన అభ్యర్థులు అప్లై చేసుకోవచ్చు.**

**మొత్తం పోస్టులు: 421 పోస్టులు**

**గ్రేడ్-3లో:** 396 పోస్టులు
**అర్హత:** పదో తరగతి ఉత్తీర్ణతతో పాటు సంబంధిత విభాగంలోట్రేడ్ సర్టిఫికేట్ ఉండాలి.
**వేతనం:** రూ. 26,600 – 90,000/-

**గ్రేడ్-5లో: 25పోస్టులు**
**అర్హత:** బీఎస్సీ చదివి ఉండాలి.
**వేతనం:** రూ. 32,000 – 1,27,000/-
**దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
**దరఖాస్తులకు చివరి తేదీ:** 30.01.2024
**వెబ్‌సైట్:** https://www.oil-india.com/current_opening.aspx



# స్నేహం

ఓ కుర్రాడిని తన స్నేహితులు.. పుట్టిన రోజు పార్టీ ఉందని పిలిపించారు. అక్కడ ఏం జరుగుతుందో తెలియక ఆ కుర్రాడు వెళ్లగానే.. అతనిపై తన మిత్రులు దాడికి దిగారు. ఫ్రెండ్ అని మరిచి విచక్షణారహితంగా చితకబాదారు. దెబ్బలు తట్టుకోలేక ఆ కుర్రాడు... తనను కొట్టద్దు అని కాళ్లావేళ్లా పడ్డా, వాళ్లు కనికరం లేకుండా అతడిని చితక బాదారు. కాగా ఆ బ్యాచ్ తమ ఫ్రెండ్‌పై ఈ రకంగా దాడి చేయడానికి కారణం... మరో స్నేహితుడిని కొడుతుంటే వద్దు అని చెప్పాడంట.

పంతొమ్మిదేళ్ల విద్య ఇంజినీరింగ్ చదువుతోంది. కాస్త నెమ్మదస్తురాలు కావడంతో తోటి స్నేహితురాళ్ళు ఆమెను ఎక్కువగా ఆటపట్టిస్తుంటారు. వారి ప్రవర్తన తనకు ఇబ్బంది కలిగిస్తున్నా ఏమీ అనలేక మౌనంగా భరిస్తోంది. అయితే మాటిమాటికీ తన విషయంలో చేస్తున్న అల్లరిని చూసి తట్టుకోలేకపోతోంది. కానీ ఏం చేయాలో తనకు అర్థం కావడం లేదు. అటు వారి అల్లరిని సహించలేక, ఇటు ఏం చేయాలో పాలుపోక తెగ సతమతమైపోతోంది. విద్యలాంటి పరిస్థితి చాలామంది అమ్మాయిలు ఎదుర్కొంటూ ఉంటారు.

జీవితంలో స్నేహితులు ఎంత ముఖ్యమో మనందరికీ తెలుసు. వారు మనకు తోడుగా ఉంటారు, మన జీవితాలను ప్రకాశవంతం చేస్తారు. అయితే, స్నేహితులందరూ మంచి వారని చెప్పలేం. కొంతమంది మన ముందు మంచిగా నటించి, మన వెనుక చెడుగా మాట్లాడతారు. ఈ రకమైన స్నేహితులను ముందుగానే గుర్తించడం, వారికి దూరంగా ఉండడం చాలా ముఖ్యం. వారి నిజ స్వరూపాన్ని గుర్తించకపోతే ప్రమాదమే. అందుకే స్నేహితులను ఎన్నుకునేటప్పుడు జాగ్రత్తగా ఉండటం చాలా అవసరం.

## స్నేహం యొక్క లక్షణాలు

స్నేహితులను ఎన్నుకునేటప్పుడు, మంచి స్నేహం యొక్క లక్షణాలను తెలుసుకోవడం ముఖ్యం. ప్రముఖ కమ్యూనికేషన్ స్కాలర్ విలియం కె. రాలిన్స్ స్నేహానికి ఐదు ముఖ్యమైన లక్షణాలు ఉన్నాయని చెప్పాడు.

1. **ఎంచుకునే శక్తి:** కుటుంబం లేదా సహవిద్యార్థులు ఇలా ఎవరితోనైనా స్నేహం చేయాలనుకుంటున్నామో నిర్ణయించుకునే అధికారం మనకు ఉంది.
2. **వ్యక్తిగతమైనవి:** స్నేహాలు చాలా వ్యక్తిగతమైనవి. ఇతరులతో పంచుకోని విషయాలను స్నేహితులతో పంచుకోవచ్చని దీని అర్థం.
3. **సమానత్వం:** స్నేహంలో అందరూ సమానమే. అంటే ఎవరూ మరొకరి కంటే ముఖ్యమైనవారు కాదు.

4. **కమ్యూనికేషన్:** నిజమైన స్నేహితులు కమ్యూనికేషన్ ద్వారా వారి బంధాన్ని పెంపొందించడానికి కృషి చేస్తారు. ఎదుటివారే అన్ని చేస్తారని ఆశించి మౌనంగా కూర్చోరు. ఇది స్నేహితుల మధ్య సంబంధాన్ని బలోపేతం చేస్తుంది.

5. **భావోద్వేగ మద్దతు:** స్నేహాలు భావోద్వేగాలకు సంబంధించినవి. ఒకరి భావాల గురించి ఒకరు శ్రద్ధ వహిస్తారు మరియు ఒకరి సంతోషాన్ని ఒకరు కోరుకుంటారు.

మంచి స్నేహమనేది లోతైన, అత్యంత అర్థవంతమైన స్నేహం. ఇది పరస్పర గౌరవం, బలమైన సంబంధంపై నిర్మించబడింది. ఈ రకమైన స్నేహం ఏర్పడటానికి, అభివృద్ధి చెందడానికి సమయం పడుతుంది కానీ అవి విలువైనది అని అరిస్టాటిల్ అంటాడు.

కాబట్టి, విలియం కె. రాలిన్స్ పేర్కొన విషయాలను అర్థం చేసుకుంటే, మంచి స్నేహితులను ఎంచుకోవడమే కాకుండా క్రైస్తవ విలువలును కోల్పోకుండా చూసుకోగలం. అందుకు...

### 1. స్నేహితులను తెలివిగా ఎన్నుకోవాలి

క్రైస్తవ విలువలను గౌరవించే, మద్దతిచ్చే వారిని స్నేహితులుగా ఏర్పచుకుంటే, వారు మన విశ్వాసానికి వ్యతిరేకంగా పనులను చేయమని మిమ్మల్ని బలవంతం చేయరు.

### 2.సరిహద్దులు ఏర్పచుకోవాలి

క్రైస్తవులుగా, మన ఇష్టా అయిష్టాలను స్నేహితులకు తెలియజేయడం ముఖ్యం. ఈ విధంగా, వారు మన పరిమితులను అర్థం చేసుకుంటారు, వాటిని గౌరవిస్తారు.

### 3. మార్గదర్శకత్వం కోరుకోవాలి

క్రైస్తవ విలువలకు కట్టుబడినప్పుడు ఏదైనా సమస్య ఏర్పడితే, విశ్వాస తల్లిదండ్రులు, సీనియర్స్, గ్రాడ్యుయేట్స్, మెంటార్స్‌తో మాట్లాడటానికి వెనుకాడకూడదు. కష్ట సమయాలను అధిగమించడంలో సహాయం చేయడానికి వారు మీకు సలహాలు మరియు మద్దతును అందించగలరు.

### మంచి స్నేహితునికి ఉండాల్సిన లక్షణాలు

■ **దయ**

మంచి స్నేహితుడు దయగలవాడు, ఇతరులతో గౌరవంగా వ్యవహరిస్తాడు.

■ **విశ్వసనీయత**

ఒక మంచి స్నేహితుడు మీ రహస్యాలను, వ్యక్తిగత సమాచారాన్ని గోప్యంగా ఉంచుతాడు.

■ **మద్దతు**

మిమ్మల్ని ప్రోత్సాహపరుస్తాడు, కష్టకాలంలో సహాయం చేస్తాడు.

■ **క్షమించడం**

మంచి స్నేహితుడు త్వరగా క్షమిస్తాడు, పగను కలిగి ఉండడు.

### విశ్వాసులు, అవిశ్వాసులతో స్నేహం ఏర్పరచుకోవడానికి బైబిల్ ఆధారం

ప్రోత్సాహం, మద్దతు, జవాబుదారీతనం అందించగల తోటి విశ్వాసులతో స్నేహం చేయడం ప్రాముఖ్యతను బైబిల్ తెలియజేస్తుంది. సామెతల పుస్తకంలో, "ఇనుము చేత ఇనుము పదునగును అట్లు ఒకడు తన చెలికానికి వివేకము పుట్టించును" (సామెతలు 27:17) అని చెప్పబడింది. విశ్వాసులతో స్నేహం ఒకరి విశ్వాసాన్ని ఒకరు బలోపేతం చేసుకోవడానికి సహాయపడుతుంది. వారు కలిసి వచ్చినప్పుడు, తమ ఆధ్యాత్మిక ప్రయాణంలోని అనుభవాలను పంచుకోవచ్చు, పరస్పరం ప్రార్థనలో బలపరచుకోవచ్చు, అవసరమైన సమయాల్లో ఒకరినొకరు ఆదరించుకోవచ్చు. అలాంటి స్నేహాలు ఆధ్యాత్మిక వృద్ధిని, క్రైస్తవ విలువలపై అవగాహన, జీవిత సవాళ్లను అధిగమించడంలో సహాయపడతాయి.

మరోవైపు, అవిశ్వాసులతో స్నేహాన్ని పెంపొందించుకోవడం ప్రాముఖ్యతను కూడా బైబిలు నొక్కిచెబుతోంది. యేసు క్రీస్తు, పన్ను వసూలు చేసేవారు, పాపులు, సమాజం బహిష్కరించిన వారితో సహా అందరితో సహవాసం చేసాడు, ప్రేమను చూపాడు. లూకా 7:34లో ఈ విధంగా ప్రస్తావించబడింది, "మనుష్యకుమారుడు తినుచును, త్రాగుచును వచ్చెను గనుక మీరు- ఇదిగో వీడు తిండిపోతును మద్యపానియు, సుంకరులకును పాపులకును స్నేహితుడును అనుచున్నారు." అవిశ్వాసులతో స్నేహం చేయడంలో నిర్ణయాత్మకంగా లేదా ప్రత్యేకంగా ఉండాలి. దీని అర్థం ఒకరి నమ్మకాలతో రాజీపడడం లేదా పాపపు కార్యకలాపాలలో పాల్గొనడం కాదు కానీ ప్రేమ, దయ, నిరీక్షణ లేని వారికి సువార్త సందేశాన్ని పంచుకోవడం. అవిశ్వాసులతో స్నేహం చేయడం ద్వారా, విశ్వాసులు తమ జీవితాల్లో దేవుని పనికి సాక్షిగా ఉండటానికి, దేవుని యొద్దకు వారిని నడిపించే అవకాశం ఉంది. అదనంగా, ఈ స్నేహాలు విశ్వాసులకు విభిన్న దృక్కోణాలు, అనుభవాల నుండి నేర్చుకునే అవకాశాలను అందించగలవు. వ్యక్తిగత

ఎదుగుదలను, వారి చుట్టూ ఉన్న ప్రపంచం గురించి అవగాహనను పెంపొందించగలవు.

**సోషల్ మీడియా ప్రభావం**

నేటి డిజిటల్ యుగంలో చాలా మంది విద్యార్థులు సోషల్ మీడియా ప్లాట్ ఫామ్‌లపై ఎక్కువ సమయం గడుపుతున్నారు. ఆన్‌లైన్‌లో స్నేహితుల ను సంపాదించడం సులభం అయినప్పటికీ, స్నేహానికి అర్థం, నిజమైన సంబంధాలను ఎలా వృద్ధి చేసుకోవాలో అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం.

ఒంటరితనం, అనారోగ్యం, ఇంటి సమస్యలు, కుటుంబ సభ్యులపై వ్యతిరేకతతో విద్యార్థుల ఇతరుల నుంచి ఓదార్పు, ప్రేమ కోరుతున్నారు. ఈ క్రమంలో అవతలి వారు చెప్పే ఓదార్పు మాటలకు కరిగిపోయి, అనుబంధాలు, భావోద్వేగాల నుంచి బయటపడలేనంతగా వారికి దగ్గరవుతున్నారు. దీని వల్ల చాలామంది ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మరికొందరైతే ప్రాణాలనే కోల్పోతున్నారు.

సామాజిక మాధ్యమాల్లో చాటింగ్ చేసేవారు స్నేహితులతో సాధారణ విషయాలు తప్ప వ్యక్తిగత విషయాలు పంచుకోకూడదు. సన్నిహితంగా చేసిన చాటింగ్ స్క్రీన్‌షాట్‌లను బహిరంగపరిచి, అవమానించడం కష్టమైన పని కాదు. అలాగే అత్యవసరమైతేనే వీడియో కాల్స్ మాట్లాడాలి. ఇప్పుడు వస్తున్న ఫోన్లలో స్క్రీన్ రికార్డింగ్ ఆప్షన్‌లో వీడియో కాల్స్‌ను రికార్డు చేయొచ్చు. దీన్ని దృష్టిలో పెట్టుకుని వీడియో కాల్స్‌లో అసభ్యకరంగా ప్రవర్తించడం, వ్యక్తిగత విషయాలు పంచుకోవడం వంటి వాటికి పూర్తి దూరంగా ఉండాలి.

**ముగింపు**

తోటి విశ్వాసులతో స్నేహం లేదా సహవాసం చేయడం ద్వారా మన ఆత్మీయ ఎదుగుదలకు బలమైన పునాది లభిస్తుంది. సరియైన మార్గంలో నడవడానికి, దేవునికి దగ్గరయ్యేలా మనలను ప్రోత్సహిస్తారు. అంతేకాకుండా మనం జవాబుదారీతనాన్ని కలిగియుండడానికి, విలువలకు కట్టుబడ్డి ఉండడానికి నేర్చుకుంటాం.

అదే అవిశ్వాసులతో స్నేహం చేసినప్పుడు, మంచి స్నేహితుడిగా/స్నేహితురాలిగా ఉంటూ వారిని దేవునికి దగ్గరగా తీసుకురావచ్చు, చదువులలో ఒకరికొకరు సహాయం చేసుకోవచ్చు, మనందరికీ భిన్నమైన బలాలు, బలహీనతలు ఉన్నప్పటికీ కలిసిమెలిసి ఉండడం, చదువుకోవడం ద్వారా ఒకరి నుండి మరొకరు నేర్చుకోవచ్చు. అంతేకాకుండా, వివిధ దృక్పథాలు, అనుభవాల నుండి అనేక విషయాలపై అవగాహన పెంచుకోవచ్చు.

మన స్నేహితులు విశ్వాసులైన, అవిశ్వాసులైన, స్నేహంలో ఉండాల్సినది యదార్థత. అది మనలో ఉన్నప్పుడు స్నేహం చాలా కాలం పాటు కొనసాగడమే కాకుండా ఒక మంచి స్నేహితునిగా/స్నేహితురాలిగా నిలిచిపోతాం. దేవుడు అట్టి కృపను దయచేయును గాక!

**- వివి**

++++++++



# Nouns

Nouns are divided into common nouns and proper nouns.

**Proper nouns** are names for particular people, places or things. They always begin with a capital letter.

**Here are some more names of people:**

Ali Baba, Florence Nightingale, Derek Jeter, Pauline, Johnny Depp, Patrick, Harry Potter, Pinocchio, Robin Hood

Your own name and the names of your friends are proper nouns too.

**The names of countries and their people are also proper nouns.**

| | |
|---|---|
| America | Americans |
| Korea | Koreans |
| Egypt | Egyptians |
| Malaysia | Malaysians |
| India | Indians |
| Pakistan | Pakistanis |
| Italy | Italians |
| France | the French |
| Japan | the Japanese |
| Thailand | Thais |

**The names of towns, cities, buildings and landmarks are proper nouns.**

Bangkok, New Delhi, London, Denver, New York , Central Park, Paris, the Eiffel Tower, Beijing, Big Ben, the Grand Canyon, the Leaning Tower of Pisa, Brooklyn Bridge, Pike's Peak

**The days of the week and months of the year are proper nouns.**

**Days**

Sunday, Monday, Tuesday, Wednesday, Thursday, Friday, Saturday

**Months**

January, February, March, April, May, June, July, August, September, October, November, December

**The names of mountains, seas, rivers and lakes are proper nouns.**

Lake Michigan, the Alps, the Himalayas, the Dead Sea, the Pacific Ocean, Mount Fuji, the Yellow River

**The names of festivals, some special events and holidays are proper nouns, too.**

**Here are more names of festivals and holidays:**

Christmas, Mother's Day, Memorial Day, April Fool's Day, Labor Day, Thanksgiving Day, Independence Day, St. Patrick's Day

**Exercise 1**

**Underline the proper nouns in the following sentences.**

1. July is often the hottest month in summer.
2. One day Ali Baba saw the forty thieves hiding in a cave.
3. Shawn and Ashley are going to the beach for a swim.
4. Mr. Lee is reading a book.
5. "I am your fairy godmother," said the old woman to Cinderella.
6. Uncle Mike is a lawyer.
7. Next Tuesday is a public holiday.
8. Many children enjoyed the movie Lion King.

**Exercise 2**

**Underline the nouns that should be capitalized. Circle the nouns that should not be capitalized.**

1. Robert louis Stevenson wrote treasure island.
2. The Capital of illinois is Springfield.
3. My Friends and I prefer Glittergums toothpaste.
4. Their Family visited Yellowstone national Park.
5. Juan and maria attend kennedy Middle school.
6. We had a Surprise Party for aunt Helen.
7. Spring and Fall are my favorite Seasons.
8. The Manager scolded his lazy Employees.



కథానిక

# కర్షకుని హర్ష గీతం

ఒక కవిత రాయాలని మనసుకు తట్టింది. దానికి కావాల్సిన పదాల పొందికను మనసులోనే అమర్చా. రాయడానికి కావాల్సిన పదాలు, ప్రాస, అన్ని పుట్టుకొస్తున్నాయి వెల్లువలా. నా మనసు సంతోషముతో ఉరకలేస్తూ వుంది. ఎక్కువ ఆలోచించే శ్రమ తీసుకోకుండానే, అందంగా అమరుతున్న కవితను చూసి నాకే ముచ్చటేసింది.

ఏంట్రా అబ్బాయి ఏం చేస్తున్నా వేటి? అంటున్న అమ్మ మాటలకు ఉలిక్కి పడి తిరిగి చూశాను. నాకు దగ్గరగా ఒక పక్కకి కుర్చీ లాక్కుని తన పమిట చెంగుతో చేతులు తుడుచుకుంటూ అన్నది, ఏదో పెద్ద సుడిగాలి వచ్చి గోడకున్న క్యాలెండర్ పేపర్లలన్నీ ఒక దాని వెనుక మరొకటి ఎగిరి పోయినట్లు భలే త్వరగా గడిచిపోయిందిరా ఆ సంవత్సరం. మొన్ననే జనవరి గడిపోయినట్లుంది. మళ్ళీ జనవరి వచ్చేసిందిరా. ఈ హడావిడి జీవితం వేగంగా ముందు కెళ్తుంటే, అంతకంటే వేగంగా నిమిషాలు, గంటలు, రోజులు, వారాలు వెనక్కి దొర్లిపోయాయి. వండుకొని తినడం, నిద్రపోవడం, ఉదయాన్నే మళ్ళీ పనులకు పరిగెత్తడం ఇదేనాయె. ఏదన్నా కొత్తగా సాధించామా అది లేకపాయే అంటూ నిట్టూర్చి తలను వెనక్కి వాల్చి కళ్ళు మూసుకుంది కాస్త రిలాక్స్ అవుతున్నట్లుగా. అమ్మ వైపు ఒక సారి చూశా, ఆ ముఖంలో ఏదో అలసట, ఆందోళన కనిపించాయి. మనసు చివుక్కుమన్నది. ఎంత కష్టపడుతుందో అమ్మ. మా కోసం తను చదువుకున్న చదువును ఉద్యోగాన్ని పక్కన పెట్టి ఎంతో భరోసాను ఇచ్చింది. ఉద్యోగ రీత్యా నాన్న వారం తరువాత ఇంటికి వచ్చినా, నాన్నకెంతో ధైర్యం అమ్మను బట్టి. చదువులు, ఇంటి పనులు, అన్నీ అమ్మే చేసేది. మా మొదటి ఉపాధ్యాయురాలు ఆమె. నేను, తమ్ముడు చక్కగా దేవునిలో ఎదుగుతున్నామంటే దేవుని కృప, అమ్మ ప్రార్థనే. నాకు ఉద్యోగం వచ్చాక అమ్మను కష్టపెట్టకుండా చూసుకోవాలి అనుకున్నాను. ఇలా చాలాసార్లు అనుకోవడం నాకు మాములే. అమ్మ తీసుకొనే ఆ కొంచెం విశ్రాంతికి నా వల్ల

ఎటువంటి అంతరాయం కలుగకూడదని బయటికి వచ్చి వసారాలో కూర్చొని మధ్యలో ఆగిన కవితను మళ్ళీ స్టార్ట్ చేశా.

దూరపు కొండలు నునుపు అన్నట్లు
దూరాన్నుండి చూసిన ఆ పొలం
పచ్చదనముతో కళకళలాడుతూ
కన్పించింది అందంగా.
సరే, బాగానే ఉంది ఫర్లేదు అంటూ
తృప్తిగా వెనుదిరిగాడో కర్షకుడు.

తీరా వెళ్ళి చూస్తే ఏముంది
ఆ కళ కళ లాడేవి ముండ్లు తుప్పులు
గచ్చపొదలే
కారణం ఏంటని ఆలోచిస్తే ఏముంది
అదును చూసి పదునైన సమయంలో
దున్నకపోవడం
గట్టి విత్తనాలు వేయక పోవడమే
చివరికి, విచారిస్తే లాభమే ముంది
దు:ఖం తప్ప.
నాగటి మీద చెయ్యి పెట్టి
వెను దిరిగితే ఇదే గతి ... అధోగతి
అనుకుంటూ కన్నీరు కార్చాడా కర్షకుడు

బీడు భూములను దున్నాలి
విత్తనాలు జల్లాలి
చల్లిన విత్తనాలు దారిపక్కన పడకుండా,
పక్షులు వాటిని ఎత్తుకు పోకుండా
రాతినేల, రక్కసి ముళ్ళల్లోకి వెళ్ళకుండా
జాగ్రత్త పడి, మెలకువగా ఉండాలనుకున్నాడు

కష్టపడే వారికే జీతం ఫలితం అని
కన్నీటితో విత్తేవారు సంతోషంతో పంటకోస్తారని
సంబరంగా పనలు మోస్తారని
యాది కొచ్చిందా కర్షకునికి

పోయినేడు చేసిన తప్పిదాలు...
జరిగిన పొరపాట్లు... నేర్పిన గుణపాఠాలు
గుర్తుకొచ్చి...

ఇకముందు అలా జరగడానికి వీల్లేదు
అనుకుంటూ... నాగటిని మోసుకొంటూ
దృఢ సంకల్పముతో ముందుకు సాగాడు
ఆనంద గీతాలు పాడుకుంటూ
ఆ రక్షకుని వేడుకుంటూ... ఆ కర్షకుడు

* * * * * *

ఆ కవితను ముగించి, రాసిన పుస్తకాన్ని పక్కన పెట్టి, ఆలోచిస్తూ ఉంటే... ఎపుడొచ్చిందో గానీ అమ్మ పక్కన ఉంచిన పుస్తకాన్ని తీసుకొని రాసిన కవితను చదివి శభాష్ నాన్న! బాగా రాశావ్ అంటూ నా తలపై ప్రేమతో నిమిరింది.

ఆ కర్షకున్ని నేనే అని ... నా కోసమే రాసుకొన్న కవితని అమ్మకు తెలీదు.

– చేగూడి శ్యామలా కృపారావ్,
టీచర్ మరియు గ్రాడ్యుయేట్, ఎ.జి జోన్

++++++++

## విజ్ఞప్తి

1) హైదరాబాద్ రీజియన్‌లో 7 జనవరి నుండి 7 మే వరకు ప్రతి ఆదివారం 2 గం॥ నుండి 7 గం॥ వరకు జరిగే "ఎక్విప్పర్ ట్రైనింగ్ ప్రోగ్రాం" కొరకు, స్పీకర్స్ సిద్ధపాటు, ప్రసెంటేషన్, హాజరవుతున్న 32 మంది డేలిగేట్స్ చక్కగా ఎక్విప్ అవునట్లు ప్రార్థించండి.



2) హైదరాబాద్ జంట నగరాల "స్టూడెంట్స్ రిసోర్స్ సెంటర్ మరియు సిటీ ఆఫీస్" కొనుగోలు, రిజిస్ట్రేషన్ పూర్తి చేయడానికి అవసరమైన రూ. 34 లక్షలు సమకూర్చ బడునట్లు ప్రార్థించండి.



ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు రక్షకుడు, ప్రభువైన యేసుక్రీస్తు నామములో శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ క్రింది విషయాలు గమనించాలని కోరుతున్నాము.

1. అడ్రస్ మారినా, మ్యాగజైన్ రాకపోయినా, నూతన సబ్ స్క్రిప్షన్, రెన్యువల్ కొరకు ఆఫీస్ స్టాఫ్ బ్రదర్ డి. సాయి (79933 97630) ను సంప్రదించ గలరు.
2. విద్యార్థి వెలుగు పోస్టల్ అవాంతరాలు లేకుండునట్లు, అందరూ చదివి ఆత్మీయ మేలు పొందేటట్లు భారంగా ప్రార్థించండి, ప్రోత్సహించండి.

– విద్యార్థి వెలుగు ఎడిటోరియల్ బోర్డ్



# జోనాథన్ మరియు శారా ఎడ్వర్డ్స్ ఒక ఆదర్శ కుటుంబం

జోనాథన్ మరియు శారా ఎడ్వర్డ్స్ అమెరికా చరిత్రలో అత్యంత ప్రభావవంతమైన వివాహబంధం కలిగి ఉన్న జంటగా పేరు పొందారు. జోనాథన్ ఎడ్వర్డ్స్ ఇప్పటికీ తన కాలపు ప్రముఖ వేదాంతవేత్తలలో మరియు బోధకులలో ఒకరిగా ప్రసిద్ధి చెందాడు. పదిహేడవ శతాబ్దంలో సుమారు 30 సంవత్సరాల పాటు కొనసాగిన పునరుజ్జీవంలో నాయకుడిగా విస్తృతంగా గౌరవించబడ్డాడు. ఆయన రచించిన వందలాది ఉపన్యాసాలు, వ్యాసాలు ఇప్పటికీ  అందుబాటులో ఉన్నాయి. ఆయన రచనలను ప్రముఖ సువార్తికులు ఇప్పటికీ చదివి అనుసరిస్తున్నారు. "Sinners in the Hands of an Angry God", "Religious Affections", "An Unpublished Essay on the Trinity" మొదలగునవి గొప్ప రచనల ుగా పరిగణించబడతాయి.

## దేవుని ప్రేమించిన యువతి శారా

శారా ఎడ్వర్డ్స్ యొక్క ప్రారంభ జీవితం గురించి పెద్దగా తెలియదు. ఆమె 1710లో ప్రముఖ విశ్వ విద్యాలయం యేల్ యొక్క వ్యవస్థాపకులలో ఒకరైన జేమ్స్ పియర్పాంట్కు జన్మించింది. చిన్నతనం నుంచి కూడా ఆమె క్రైస్తవ భక్తి కలిగి జీవించింది. ఆమె దేవునిని ఎంతో ప్రేమించేది. ఎప్పుడూ దేవుని యందు సంతోషిస్తూ, ఆయనను పాటలతో కీర్తిస్తూ, అందరితో మాట్లాడుతూ ఎంతో

ఉత్సాహంగా ఉండేది. యవ్వన ప్రాయంలోనే క్రీస్తును స్వంత రక్షకునిగా స్వీకరించింది. “సృష్టికర్తకు సన్నిహితంగా ఉండటం ద్వారానే సృష్టిలోని జీవులకు గొప్ప ఆనందం లభిస్తుంది” అని భావించేది.

### ఒక అసాధారణ కలయిక: భార్యగా శారా ఎడ్వర్డ్స్

శారా వివాహం జోనాథన్ పరిచారకునిగా నియమించబడిన సంవత్సరంలోనే, ఆమె పదిహేడేళ్ల వయసులో ఉన్నప్పుడే జరిగింది. వారి ఇద్దరి వ్యక్తిత్వాలు చాలా భిన్నమైనవి. అతడు పండితుడు మరియు ముభావి. ఆమె ఇతరులతో ఉండటానికి ఇష్టపడేది. కానీ వారిద్దరికీ దేవునిపట్ల ఒకే విధమైన ప్రేమ ఉండేది. వారిరువురు కలిసి ఒక అద్భుతమైన కుటుంబాన్ని ఏర్పరచుకున్నారు.

జోనాథన్‌ను వివాహం చేసుకున్న తరువాత శారా మసాచుసెట్స్‌లోని నార్తాంప్టన్‌లోని ఇంటికి మారింది. అక్కడ సంఘంలో బోధకునిగా ఉన్న తన తాత సోలమన్ స్టోడార్డ్‌కు సహాయకుడిగా పనిచేశాడు. 1729 ఫిబ్రవరిలో స్టోడార్డ్ మరణించిన తరువాత మసాచుసెట్స్ కాలనీలో అతిపెద్దదైన, సంపన్నమైన మరియు అత్యంత ప్రసిద్ధి చెందిన సంఘం యొక్క బాధ్యతలను జోనాథాన్ స్వీకరించాడు.

జోనాథన్, శారా తమ సంఘంలో ప్రారంభమై చుట్టుపక్కల ప్రాంతాలకు వ్యాపించిన గొప్ప ఆత్మీయ మేల్కొలుపులో భాగమయ్యారు. ఈ సమయంలో తాను దేవునిపట్ల అమితమైన ప్రేమను, ఆయనలో విశ్రాంతిని, సంతోషాన్ని పొంది, ఆయన సేవకు, మహిమకు తనను తాను నూతనంగా సమర్పించుకోవడం ప్రారంభించానని శారా స్వయంగా ప్రకటించింది.

### క్రీస్తుకు సామీప్యంగా శారా కుటుంబ జీవితం

1728లో శారా మరియు జోనాథన్‌లకు కలిగిన పదకొండు మంది సంతానంలో మొదటి ఆడపిల్ల జన్మించింది. వారి ఇంటికి వచ్చిన అధితులు వారి కుటుంబ జీవితం యొక్క ఆత్మీయత మరియు ప్రేమకు సాక్ష్యమిచ్చారు. శారా దేవుని ప్రసన్నతను తెలుసుకోవడం ప్రారంభించింది. 1735 నాటికి ఆమె నాలుగు సార్లు ప్రసవించింది (ఆ దినాలలో చాలా కష్టతరమైనది). కానీ ఆమె ఇలా రాసింది– చాలా బాధల సమయంలో, నేను తరచూ ఇలా అనగలిగాను: “పరలోకంలో నువ్వు తప్ప నాకు ఎవరున్నారు? మరియు భూమిపై నిన్ను తప్ప నేను కోరుకునే వారు ఎవరూ లేరు. నా ప్రాణము దేవుని కొరకు, జీవముగల దేవుని కొరకు దాహము కలిగియున్నది.”

31 సంవత్సరాల వయస్సు వరకు శారా జీవితం సాఫీగా సాగింది. ఆమె తరచుగా భావోద్రేకము కలిగి మనోవేదన కలిగి ఉండేది. ఈ ప్రవర్తన ఎక్కువసార్లు ప్రసవ వేదన సంబంధమైన బాధల గుండా వెళ్ళడం ద్వారా కలిగి ఉండవచ్చు. ఆమె కొన్నిసార్లు తన భర్త కీర్తిని ఎక్కువగా ఆకాంక్షించేది మరియు పట్టణ ప్రజల నుండి చెడు అభిప్రాయం ఏదైనా వస్తుందేమోనని భయపడేది. ఒక్కోసారి ఆమె ఆందోళనకు గురయ్యేది.

కానీ అదే సమయంలో రోజుకు పదమూడు గంటల వరకు అధ్యయనంలో గడుపుతూ దైనందిక కుటుంబ వ్యవహారాలలో తలదూర్చని భర్తతో శారా తన ఇంటిని నిర్వహించవలసి వచ్చేది. ముగ్గురు కొడుకులు, ఎనిమిది మంది కూతుళ్లను పెంచడంతో పాటు అతిథులను నిరంతరం అలరించడం ఓ మహిళకు సామాన్యమైన విషయం కాదు. ఎడ్వర్డ్స్ ఇంటికి తరచూ వచ్చే మరో గొప్ప బోధకుడు జార్జ్ విట్ ఫీల్డ్, ఎడ్వర్డ్స్ కంటే మధురమైన జంటను తానెప్పుడూ చూడలేదని అన్నాడు. ఆమె “సౌమ్యమైన మరియు నిశ్శబ్దమైన ఆత్మతో అలంకరించబడింది. అయినప్పటికీ తెలివైన, సమర్థురాలైన స్త్రీగా, దేవుని విషయాల గురించి దృఢంగా మాట్లాడగలిగింది మరియు ఆమె భర్తకు చాలా సహాయకారిగా కనిపించింది” అని అతను పేర్కొన్నాడు.

### జోనాథాన్ మరియు శారాల వివాహ మాధుర్యం

జోనాథన్ మరియు శారాల వివాహంలో కనిపించిన ఒక అరుదైన లక్షణం ఏమిటంటే, అతడు ఆమెను తెలివైన మహిళగా గౌరవించాడు.

ఆమె బాగా చదువుకుంది, వారి కుమార్తెలు కూడా బాగా చదువుకున్నారు. అందువలన, ఆమె అతని దైనందిక వ్యవహారాలను నిర్వహించడమే కాకుండా, పరిచర్యలో సైతం అతనికి సహాయ పడగలిగింది. వివాహ బలాన్ని పెంచే మరొక ప్రేమ బంధం వారిలో ఉంది. శారా, జోనాథానులు క్రీస్తులో ఒకే కుటుంబ సభ్యులు మరియు ఒకే పరలోక రాజ్యానికి వారసులు. ఇది వారికి భూలోక ఆప్యాయతల కంటే ఎక్కువ.

## నార్తాంప్టన్‌లో మరియు న్యూ ఇంగ్లాండ్‌లో ఉజ్జీవం

జోనాథన్ తన పరిచర్యను ప్రారంభించిన సమయంలో నార్తాంప్టన్‌లో చాలా మంది ప్రజలు చర్చికి హాజరయ్యేవారు. అయితే చాలామంది నామమాత్రపు క్రైస్తవులు. తక్కువ నైతిక ప్రమాణాలతో చాలా మంది యువత క్రీస్తును



రక్షకునిగా స్వీకరించలేదు. అయితే 1734లో ఒక యువకుడి ఆకస్మిక మరణం సంఘాన్ని కదిలించింది. అంత్యక్రియల సమయంలో జోనాథన్ కీర్తన 90:5-6పై బోధించాడు. మరణానికి మరియు తీర్పుకు సిద్ధం కావాలని అందరినీ సవాలు చేశాడు. చిన్న చిన్న ప్రార్థన బృందాలు ఏర్పడ్డాయి. 1735 ప్రారంభంలో చాలా మంది తమ పాపాల నిమిత్తమై పశ్చాత్తాపపడ్డారు మరియు రక్షణ నిశ్చయతను కనుగొన్నారు. ఐదు నుండి ఆరు వారాల వ్యవధిలో వారానికి సగటున ముప్పై మంది క్రీస్తును అంగీకరించారు. ఆరు నెలల తర్వాత మూడు వందల మంది క్రీస్తును వెంబడించారు.

మరుసటి సంవత్సరం పొడవునా నార్తాంప్టన్‌లో మరియు న్యూ ఇంగ్లాండ్‌లోని అనేక ఇతర కమ్యూనిటీలలో అలాగే బ్రిటన్ మరియు వెలుపల కూడా పునరుజ్జీవం కొనసాగింది. జార్జ్ విట్‌ఫీల్డ్ 1740లో న్యూ ఇంగ్లండ్‌ను సందర్శించినప్పుడు అతను వేలాది మంది ప్రజలకు బోధించాడు.

జోనాథన్ 1742 ప్రారంభంలో ఇంటి నుండి దూరంగా బోధిస్తున్నప్పుడు నార్తాంప్టన్‌లో మరింత పునరుద్ధరణ జరిగింది. తన భర్త తిరిగి వచ్చే వరకు శారా జీవించి ఉంటుందా అని కొందరు ఆశ్చర్యపోయారు. కానీ ఆమె "నేను క్రీస్తు ప్రేమ యొక్క స్వర్గపు మాధుర్యం, నాతో ఆయన సాన్నిహిత్యం మరియు నాపట్ల ఆయన ప్రేమ గురించి స్థిరమైన, స్పష్టమైన మరియు సజీవమైన భావనలో కొనసాగాను" అని పలికింది.

దేవుని ప్రేమ యొక్క వ్యక్తిగత అనుభవంతో పాటు, ఆమె ఇతరుల పట్ల తీవ్రమైన ప్రేమ మరియు కరుణను కలిగి వుండేది. పరిచర్యలో ఆమె మరింత ప్రభావవంతంగా పనిచేసేది. "దేవుని మహిమపరచడం ప్రాధాన్యత. అది బాధను కలిగి ఉంటే, అలాగే కొనసాగండి. ఆయన మహిమ అన్నింటిలోనూ ఉంది."

## విపత్కర పరిస్థితుల మధ్య పరిచర్య

1744లో ఇంగ్లండ్ మరియు ఫ్రాన్స్ యుద్ధం ప్రకటించినప్పుడు నార్తాంప్టన్ వంటి పట్టణాల నివాసులు దాడికి గురి అయ్యారు. ఇంగ్లీష్ సెటిలర్లను చంపడానికి ఫ్రెంచ్ కెనడియన్లు ఉత్తర అమెరికా భారతీయుల మధ్య మిత్రులకు డబ్బు చెల్లించారు. పట్టణం నిరంతరం అప్రమత్తంగా ఉన్నప్పటికీ పలువురు మృతి చెందారు. జోనాథన్ మరియు శారా ప్రశాంతంగా ఉండి పరిచర్య చేయడానికి అక్కడే ఉన్నారు. అయినప్పటికీ యుద్ధం ఆర్థిక ఇబ్బందులకు దారితీసింది. పారిష్ సభ్యులు తమను తాము పోషించుకోవడానికి చాలా కష్టపడ్డారు మరియు ఎడ్వర్డ్స్ జీతం తరచుగా చెల్లించబడలేదు. శారా చర్చికి సవివరమైన గృహ బడ్జెట్‌లను సమర్పించవలసి వచ్చింది మరియు ప్రతి ఆరాధన ముగింపులో విశ్వాసులు మాత్రమే ప్రభు సంస్కారం తీసుకోవాలని జోనాథన్ ప్రకటించాడు. ఇది వివాదానికి కారణమైంది. జోనాథన్ సొంత బంధువులతో సహా చర్చిలోని వర్గాలు ఆయనకు వ్యతిరేకంగా మారాయి. చర్చి చివరికి జూన్ 1750లో జోనాథన్‌ను తొలగించింది, కుటుంబానికి ఆర్థిక సహాయం లేకుండా చేసింది. అయినప్పటికీ జోనాథన్ మరియు శారా ఎవరినీ దీని విషయమై ద్వేషించలేదు. దేవుడు తప్ప అందరి అభిప్రాయానికి వారు లోబడలేదు. తరువాత ఒక బంధువు వారి గురించి అనేక అసత్యమైన అపవాదులను వ్యాపించాడని అంగీకరించాడు. కాని వారు ఎప్పుడూ అతడిని బహిరంగంగా నిరూపించాలని కోరలేదు.

1751లో స్టాక్‌బ్రిడ్జ్‌లోని రిమోట్ మిషన్ స్టేషన్‌కు పరిచర్య చేయడానికి వచ్చిన పిలుపును జోనాథన్ అంగీకరించాడు. నార్తాంప్టన్‌తో పోలిస్తే పరిస్థితులు కఠినంగా ఉన్న సరిహద్దుకు కుటుంబం మకాం మార్చింది. ఈ స్థావరం పన్నెండు ఆంగ్ల కుటుంబాలతో పాటు ఉత్తర అమెరికా భారతీయుల యొక్క రెండు వేర్వేరు సమూహాలతో రూపొందించబడింది. అయినప్పటికీ, ఉద్రిక్తతలు ఎక్కువగా ఉన్నాయి మరియు ఆంగ్లేయులు మరియు ఫ్రెంచ్ వారి మధ్య కొనసాగుతున్న యుద్ధం కారణంగా అందరూ భయంతో జీవించారు. భారతీయులు మధ్యలో చిక్కుకున్నారు. ప్రతి రోజు, భయంకరమైన దారుణాల గురించి వార్తలు వచ్చాయి. అంతర్భాగాన్ని విడిచిపెట్టిన శరణార్థుల ప్రజలకు, అలాగే వారితో వచ్చిన సైనికులకు శారా భోజనం అందించాల్సి వచ్చింది. స్నేహితులు మరియు కుటుంబ సభ్యులు ఎడ్వర్డ్స్‌ను పరిచర్య విడిచిపెట్టమని వేడుకున్నారు. కానీ జోనాథన్ మరియు శారా తమ పిలుపు మార్గంలో బయటకు రావడం కంటే అక్కడే సురక్షితంగా ఉన్నామని భావించారు.

ఎడ్వర్డ్స్ ఉత్తర అమెరికా భారతీయుల పట్ల భారం కలిగి ఉన్నారు. వారి 9 ఏళ్ల కుమారుడిని కూడా మరొక భారతీయ భాష నేర్చుకోవడం కోసం ఒక మిషనరీతో మారుమూల ప్రాంతానికి పంపారు. జోనాథన్ ఒక లేఖలో ఇలా వ్యాఖ్యానించాడు "భారతీయులు నా కుటుంబం పట్ల, ముఖ్యంగా నా భార్య పట్ల చాలా సంతోషంగా ఉన్నారు"

## ఎడ్వర్డ్స్ కుటుంబంలో విషాదం

1740ల చివరి నుండి ఎడ్వర్డ్స్ కుటుంబం అనుభవించిన దు:ఖాల పరంపర అత్యంత కఠినమైనది. జెరూషా ఎడ్వర్డ్స్, జోనాథన్ మరియు సారా యొక్క రెండవ కుమార్తె 1748లో 17 సంవత్సరాల వయస్సులో మరణించారు. డేవిడ్ బ్రెయినార్డ్ అనే సందర్శకుడైన మిషనరీ క్షయవ్యాధితో బాధపడుచుండగా ఆయన సంరక్షణకు ఆమె ముందుకొచ్చింది. కానీ ఆమె కూడా ఆ వ్యాధితో మరణించింది. అసాధారణమైన దైవభక్తితో జెరూషా "కుటుంబపు పుష్పం"గా పరిగణించబడింది. కానీ ఆమె తల్లిదండ్రులు తమ కుమార్తె తన ప్రియ ప్రభువుతో ఉన్నదని తెలుసుకుని దేవుని సార్వభౌమాధికారానికి లోబడ్డారు.

1752లో, 20 ఏళ్ల ఎస్తేర్ ప్రిన్స్‌టన్‌లోని

న్యూజెర్సీ కళాశాల అధ్యక్షుడైన 36 ఏళ్ల ఆరోన్ బర్‌ను వివాహం చేసుకుంది. కానీ ఆరోన్ 1757లో కేవలం 41 సంవత్సరాల వయస్సులో మరణించాడు. న్యూజెర్సీ కళాశాల అధ్యక్షుడిగా జోనాథన్ అతని స్థానంలోకి రావడానికి ఆహ్వానించబడ్డాడు. అతడు కుటుంబం కంటే ముందుగా ప్రిన్స్‌టన్‌కు వెళ్లాడు. పదవిని చేపట్టిన వెంటనే మార్చి 1758లో, జోనాథన్ మశూచి వ్యాధి వలన మరణించాడు. మరణిస్తున్నప్పుడు అతడు శారాకు సందేశం పంపాడు. వారు ఆనందించిన "అసాధారణ కలయిక" కోసం దేవునికి కృతజ్ఞతలు తెల పుతూ, క్రీస్తులో వారి ముందు ఉన్న శాశ్వతత్వం వైపు చూస్తున్నానని తెలిపాడు. శారా తన భర్త అకాల మరణం గురించి భయంకరమైన వార్తను అందుకున్నప్పుడు ఆమె గొప్ప విశ్వాసంతో ప్రతిస్పందించింది. అంతలోనే ఆమెకు మరో భయంకరమైన వార్త అందింది. ఎస్తేర్ తన తండ్రి మరణించిన కొన్ని రోజులకే మరణించింది. శారా వెంటనే తన స్వంత కుటుంబాన్ని విడిచిపెట్టి తన ఇద్దరు అనాథ మనవళ్లను తీసుకురావడానికి ప్రిన్స్‌టన్‌కు వెళ్లింది. తిరిగి ఇంటికి వెళ్ళే మార్గంలో ఆమె తీవ్ర అనారోగ్యంతో అక్టోబర్ 2, 1758న 48 సంవత్సరాల వయస్సులో మరణించింది.

**ముగింపు**

శారా తన జీవితంలో, తన సొంత కుటుంబంలో లేదా నార్తాంప్టన్‌లో మాత్రమే కాకుండా, ప్రపంచం అంతటా పునరుజ్జీవనం కోసం ఆకాంక్షించింది. ఎడ్వర్డ్స్ ఆశయాలు మరియు ప్రార్థనలు వ్యక్తిగత, కుటుంబ లేదా సంఘ ఆందోళనలకు మించినవి. అవి క్రీస్తు యొక్క అంతిమ మరియు విశ్వ విజయానికి సంబంధించినవి. కాబట్టి ప్రపంచ సువార్తీకరణ మరియు పునరుజ్జీవం కోసం ప్రార్థనలో ఐక్యం కావాలని జోనాథన్ విశ్వాసులందరినీ కోరేవాడు.

మనం కుటుంబాల పట్ల దేవుని ప్రణాళికను అర్థం చేసుకుందాం. యెహోషువా 24:15 లో చెప్పిన విధంగా "నేనునూ, నా యింటివారునూ యెహోవాను సేవించెదము" అంటూ కలసి పని చేయడంలోని ఆనందాన్ని పొందుదాం. మనం దేవుణ్ణి ఎక్కువగా ప్రేమిస్తూ, ఆయన ప్రేమను ఆస్వాదిస్తున్నప్పుడు, ఆయన అందరిచేత ఘనపరచబడాలని మరియు ఆయన మహిమ భూమిని నింపాలని ఆశ పడతాము. మనము కూడా మన స్వంత అనుభవంలో, మన కుటుంబం, మన సంఘం, మన దేశం మరియు ప్రపంచ పునరుజ్జీవం కోసం ప్రార్థించి పాలిభాగస్థులమవుదాము.

**(పై వ్యాసం ఇంటర్నెట్ వనురుల నుండి సేకరించబడినది)**

– **రూత్ వినయ్,** ప్రగతినగర్, హైదరాబాద్

\+ + + + + + + +

## డిసెంబర్ '23 పజిల్ – యోవేలు గ్రంథము (1-3 అధ్యాయాలు)

**అడ్డం**

4. ఏదేను వనము వలె
5. సీయోను కొండ మీద
7. అన్యజనులతో
9. బలాఢ్యులను
11. రక్షింపబడుదురు
14. మిడుతలు

**నిలువు**

1. హృదయములను
2. సీయోను
3. సిగ్గునొందరు
4. ఏదోము
6. కొండలనుండి
8. జనముల
9. బహు భయంకరము
10. ఉరుము వలె
12. పశువులు
13. భూమి

**విజేతలు :**

1.శ్రీలత బాలాజీ, స్టాఫ్, సైనిక్‌పురి 2. మహేశ్వరి, స్టడీ సెంటర్



# స్థిరమైన క్రైస్తవ జీవితం

మృదుల ఎప్పుడూ ఇంతే. సరదాగా ఎప్పుడైనా అలా నైట్ పార్టీకి వెళ్దామంటే రాదు. ఎప్పుడూ ప్రార్థన, బైబిల్ అంటుంది. ఒక సరదా సంతోషం ఉండదు. ఆమె లోకం ఆమెది. పరీక్షలలో చూపించినా, చూసి రాయదు. అదేమంటే దేవునికి ఇష్టం లేదు అంటుంది. ఏంటో దీని పిచ్చి అయినా మార్కులు మాత్రం బాగానే వస్తాయి అని కళ్యాణి ఆలోచిస్తూ ఉండగా మృదుల గదిలోకి వచ్చింది. ఏది ఏమైనా గానీ ఈ అమ్మాయిలో ఏదో ప్రశాంతత కనిపిస్తుంది. అందరితో మంచి సంబంధాలు ఉంటాయి. కొన్నిసార్లు నాకు కూడా తనలాగా ఉండాలని అనిపిస్తుంది, కానీ కష్టం బాబు అనుకుంటూ అక్కడి నుండి క్యాంటీన్‌కు బయల్దేరింది.

మృదుల తన క్రైస్తవ జీవితంలో స్థిరంగా ఉన్నట్లు మనం చూస్తున్నాం. స్థిరమైన క్రైస్తవ జీవితమంటే పరిస్థితులు మారినా దేవుని వెంబడించడంలో మార్పు లేకుండా స్థిరంగా కొనసాగడం.

### స్థిరమైన క్రైస్తవ జీవితం యొక్క ప్రాముఖ్యత

యోసేపు జీవితాన్ని మనం గమనించి నప్పుడు చిన్నతనంలో నుండి అతను దేవునిపై ఆధారపడడం, జీవితంలో ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా దేవునిపై విశ్వాసాన్ని, భక్తిని విడువకపోవడం మనం చూస్తాము. చిన్న వయసులోనే అవమానించబడ్డాడు, తృణీకరించబడ్డాడు. తన సొంత అన్నలే తనును అమ్మివేసారు. మోసానికి గురయ్యాడు, మానసికంగా చాలా క్షోభకు గురయ్యాడు. అయినప్పటికీ ఎటువంటి పరిస్థితులలో ఉన్నా కృంగిపోక తనకు ఇవ్వబడ్డ పనిని నిబద్ధతతో చేయగలిగాడు. అతనిలో ఉన్న అచంచల విశ్వాసం, నిబద్ధత అతని విజయానికి కారణం అయింది. అతనిలో ఉన్న స్థిరత్వానికి

కారణం దేవునితో అతనికి ఉన్న వ్యక్తిగత సంబంధం.

మనం రక్షించబడిన తరువాత మనమొక యుద్ధ భూమిలో ఉన్నామని అర్థం చేసుకోవాలి. శత్రువుని బాణాలను ఎదుర్కోవాలన్నా, మన క్రైస్తవ పోరాటాన్ని అంతం వరకు కొనసాగించాలన్నా స్థిరత్వం అవసరం. 2 తిమోతి 2:3-6 వచనాల్లో ఉన్నట్లుగా ఈ జీవన వ్యాపారములలో చిక్కుకొనకుండా, నియమ ప్రకారము పోరాడాలంటే దేవునితో వ్యక్తిగత సంబంధం సరిగ్గా ఉండాలి. దేవుని యొక్క ఉద్దేశాలు మన జీవితంలో నెరవేర్చబడాలంటే మనము విశ్వాసంలో, విధేయతలో స్థిరంగా ఉండాలి.

**స్థిరమైన విశ్వాసం కలిగి ఉండాలంటే**

**1. మౌనధ్యాన సమయం**

మన మౌనధ్యాన సమయం అర్థవంతంగా, దేవుని స్వరాన్ని వినగలిగే విధంగా ఉంటే, మనం చేసే ప్రతి పనిలో దేవుని సహాయాన్ని చూడగలం, సరైన నిర్ణయాలు తీసుకోగలం. దినదినం ఆయనను పోలి నడుచుకోవడం నేర్చుకుంటాము. దేవునిలో నిలిచి ఉంటాం (యోహాను 15:1-8).

**2. ప్రార్థన**

దానియేలు ముఖ్యమైన బాధ్యతగల అధికారంలో ఉన్నప్పటికీ దేవునితో సమయం గడపటానికి అత్యంత ప్రాముఖ్యతనిచ్చాడు. అతని జీవితంలో దేవుడు సింహాల నోళ్లు మూయించాడు. దేవుని నామం మహిమపరచబడింది, దేవుని గుణ లక్షణాలు అన్యుడైన రాజు ద్వారా ప్రజలకు తెలియపరచబడ్డాయి.



ప్రార్థన మనకున్న అత్యంత శక్తివంతమైన ఆయుధం. మనం ఎదుర్కొనే రోజువారీ సమస్యలను, శోధనలను జయించడానికి ప్రతిదినం ప్రార్థనలో సమయం గడపడం చాల అవసరం. మనం చేసే ప్రార్థనలు వేషధారణ లేకుండా, యథార్థ హృదయంతో దాపరికం లేకుండా దేవునితో మాట్లాడగలిగేలా ఉండాలి. సమయం అనుకూలిస్తే క్రమం తప్పకుండా వ్యక్తిగత ఉపవాస ప్రార్థనలు కలిగి ఉండటం ఎంతో మేలు.

**3. ఇతర విశ్వాసులతో సహవాసం**

మనం విశ్వాసంలో స్థిరంగా ఉండాలంటే ఇతర విశ్వాసులతో సహవాసం కలిగి ఉండటం ఎంతో ముఖ్యం. షద్రక్, మేషాకు, అబేద్నెగోలు ఒకరితో ఒకరు సహవాసంలో ఉండటం వల్ల ప్రాణాలకు సహితం తెగించి దేవుని కోసం ధైర్యంగా నిలబడగలిగారు. మనం ఏదైనా సమస్యలో ఉన్నప్పుడు మనల్ని అర్థం చేసుకునే అన్నతోగాని, అక్కతోగాని విషయం పంచుకున్నప్పుడు హృదయం తేలిక అవుతుంది. వారు మనకోసం ప్రార్థన చేస్తారు. సహవాసం జీవితంలో సరైన నిర్ణయాలు తీసుకోవడానికి దోహదపడుతుంది (హెబ్రీ 10:25).

**4. సరైన సంబంధ బాంధవ్యాలు**

విశ్వాసులముగా మనము తోటి సహవాసులతో, బంధువులతో, చుట్టుపక్కలవారితో సరైన సంబంధాలు కలిగి ఉండాలి. యేసు ప్రభువు భూమి మీద జీవించినంత కాలము తనతోటి వారితో ఎలాంటి సంబంధాలు కలిగియున్నాడో మనం అధ్యయనం చేయాలి. ఆయన మనుష్యులతో మాట్లాడిన విధానం, విలువ ఇవ్వడం, ప్రేమ చూపించడం వంటి లక్షణాలు మనం కూడా అలవర్చుకోవాలి. ఆత్మ ఫలం (గలతీ 5:22) మన జీవితంలో ఫలించాలని ప్రార్థన చెయ్యాలి, అందుకోసం పాటుపడాలి.

**5. బైబిల్‌లోని వ్యక్తులను, సంఘటనలను అధ్యయనం చేయడం**

బైబిల్‌ను క్షుణ్ణంగా అధ్యయనం చేయడం ద్వారా దేవుడు, అయన పనితీరు మనకు అర్థమవుతుంది. ఆయా సందర్భాలలో వారికి సహాయం చేసిన దేవుడు మనకు కూడా సహాయం చేస్తాడనే భరోసా మనకు వస్తుంది. మనకు అనుమానము లేదా కృంగుబాటు వచ్చినప్పుడు పడిపోకుండా, మోసపోకుండా ఉండటానికి సహాయపడుతుంది (రోమా 8:38-39).

## 6. విధేయత

వాక్యం చదువుతున్నప్పుడు, వింటున్నప్పుడు దేవుడు మనకు కొన్ని విషయాలను గ్రహింపుకు తెస్తున్నప్పుడు మనం విధేయత చూపడం నేర్చుకోవాలి. కొన్నిసార్లు మనకు ఇష్టం ఉండకపోవచ్చు లేక కష్టంగా ఉండొచ్చు, కానీ విధేయత చూపడం ద్వారా మనం పరిశుద్ధపరచబడతాము. మన జీవితం మనకు,



ఇతరులకు ఆశీర్వాదకరంగా మారుతుంది. మోషే విధేయత ఇశ్రాయేలు జనాంగం మొత్తం బానిసత్వం నుండి విడుదల పొందటానికి కారణం అయింది.

## 7. పాపాన్ని విడిచిపెట్టడం

మనం రక్షించబడినప్పటికీ శోధనలకు గురవుతూ ఉంటాము. మన జీవితంలో ఏదైనా దేవునికి ఇష్టం లేనిది ఉంటే దానిని విడిచిపెట్టలేకపోతే విశ్వాసంలో స్థిరంగా ఉండలేము. మన శరీరాన్ని రోజు ఎలా అయితే శుభ్రపరచుకుంటామో మనలో ఉన్న పాపం విషయంలో కూడా మెలకువ కలిగి, దేవుని సన్నిధిలో ఒప్పుకుని, దేవుని సహాయంతో విడిచిపెట్టడం మనం నేర్చుకోవాలి.

ఇస్కరియోతు యూదా యేసు ప్రభువుతోనే ఉన్నప్పటికీ ధనం మీద వ్యామోహం ఉంచడం, పశ్చాత్తాపపడకపోవడం వల్ల తన శరీరాన్ని, ఆత్మను నాశనం చేసుకున్నాడు. మనం తీసుకునే ప్రతి నిర్ణయానికి పర్యవసానం ఉంటుంది. అది మంచిదైనా, చెడ్డదైనా విశ్వాసంలో స్థిరంగా ఉండాలంటే మన నిర్ణయాలు, ఆశలు, ఆశయాలు వాక్యానికి సరితూగుతున్నాయో లేదో గమనించుకోవాలి.

## 8. పైనున్నవాటిని వెదకడం

ఈ లోకంలో మన ప్రయాణం కొంత సమయం మాత్రమే అనే సత్యం మనం అర్థం చేసుకున్నప్పుడు జీవితంలో ఏది ముఖ్యం, ఏది అవసరం అనే గ్రహింపు మనకు కలుగుతుంది. బాధ్యతతో సువార్తీకరణ చేయడం ద్వారా సత్యాన్ని మనం పదే పదే గుర్తుచేసుకోవడం జరుగుతుంది. అది మనం విశ్వాసం నుండి వైదొలగకుండా ఉండేందుకు తోడ్పడుతుంది.

## 9. ఆటంకాలను అధిగమించడం


మన క్రైస్తవ జీవితం, పార్కింగ్ లైట్లతో నగరం గుండా డ్రైవింగ్ చేయడం లాంటిది కాదు. ఇది స్పష్టమైన దిశలో నెమ్మదిగా నడిచే మారథాన్. అయినప్పటికీ, మన క్రైస్తవ అనుభవంలో కొన్ని సమయాల్లో మనందరికీ ఆధ్యాత్మిక ఆకుపచ్చ మరియు ఎరుపు లైట్ల అస్థిరతలు వస్తాయి. మన క్రైస్తవ జీవిత ప్రశాంతంగా ఎటువంటి ఇబ్బంది లేకుండా, బాగా సాగుతుంది అనుకున్నపుడు అకస్మాత్తుగా ఆధ్యాత్మిక సోమరితనం, నిర్లక్ష్యం, స్వీయ-క్రమశిక్షణ లేకపోవడం వంటి “ఎరుపు వెలుగులు'' ఎదురవుతాయి. కొన్నిసార్లు కృంగుబాటుకు గురి అవుతాము. శక్తి లేనట్లుగా అనిపిస్తుంది. పాపంలో చిక్కుకునే అవకాశం ఉంటుంది. కానీ దేవుడు వీటన్నిటిలో మనకు సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నారని మనం గుర్తుపెట్టుకోవాలి. వాక్యాన్ని సరిగా అధ్యయనం చేయడం, ప్రార్థన, సహవాసం, ఇతర విశ్వాసుల జీవితాలను చదవటం ద్వారా పరిస్థితులను మనం అధిగమించవచ్చు.

## ముగింపు

మనం దేవునిలో స్థిరంగా ఉండటం ద్వారా మన జీవితాలను చూసి ఇతరులు దేవునివైపు ఆకర్షితులయ్యే అవకాశముంది. అది వారి రక్షణకు మార్గాన్ని సుగమం చేస్తుంది. మన జీవితం ద్వారా దేవుడు మహిమపర్చబడతాడు. దేవుని ఉద్దేశాలు మన జీవితంలో నెరవేర్చబడతాయి. అనేకమందికి ఆశీర్వాదకరంగా మనం ఉంటాము. మనముందు అనేకమంది విశ్వాసులు ఇటువంటి స్థిరమైన విశ్వాసాన్ని చూపించారు, మనకు మాదిరికరంగా ఉన్నారు. మనం కూడా దేవుని ఉద్దేశాలకు తగిన విధంగా జీవిద్దామా? స్థిరమైన క్రైస్తవ జీవితం కలిగి ఉందామా?

– ఎం.వినీల,
హైదరాబాద్

# జనవరి '24 పజిల్ - హోషేయ గ్రంథము (1-3 అధ్యాయాలు)



**అడ్డం**

5. ఎవరికి ఇష్టురాలై దాని యొద్దకు పోయి దానిని ప్రేమించుమని యెహోవా సెలవిచ్చుచున్నాడు?
8. ఎవని చేతిలో నుండి దాని విడిపించువాడు ఒక్కడు లేకపోవును?
9. ఎందుచేత యెహోవా దానిని శిక్షిస్తాను అంటున్నాడు?
10. యెహోవాయే అన్నియు ఇచ్చెనని విచారించక అది వాటిని వేటి కొరకు ఉపయోగపరచెను?
11. ఏ దినము మహా ప్రభావము గల దినముగ నుండునని యెహోవా సెలవిచ్చుచున్నాడు?
13. ఎన్ని దినములు నా పక్షమున నిలిచియుండి యే పురుషుని కూడకయు వ్యభిచారము చేయకయు నీవుండవలెను?
14. ఏ లోయను ఆయన నిరీక్షణ ద్వారంగా చేసెదను అంటున్నాడు?
15. ఎవరు చూచుచుండగా యెహోవా దాని పోకిరితనమును బయలుపరతునని సెలవిచ్చుచున్నాడు?
16. గోమెరు రెండవ కుమారుని పేరేమిటి?
18. యెజ్రెయేలు లోయలో యెహోవా ఇశ్రయేలు వారిని ఏమి చేతునని చెప్పాడు?

**నిలువు**

1. జనులు యెహోవాను విసర్జించి బహుగా ఏమి చేశారు?
2. ఎవరి యెడల యెహోవా జాలిచూపుతాను అన్నాడు?
3. అది ఇక మీదట ఏ పేళ్లను జ్ఞాపకమునకు తెచ్చుకొనకుండ చేస్తాను అని యెహోవా చెప్తున్నాడు?
4. ఎప్పుడు వారు భయభక్తులు కలిగి యెహోవా అనుగ్రహము నొందుటకై ఆయన యొద్దకు వత్తురని యెహోవా చెప్తున్నాడు?
6. యుద్ధము దేశములో నుండకుండ మాన్పించి వారిని ఎలాగు నివసింప చేస్తానని యెహోవా చెప్తున్నాడు?
7. ఎలాగు ఇశ్రాయేలీయులు చాల దినములు రాజులేక బలినర్పింపక యుందురని యెహోవా చెప్తున్నాడు?
8. భూమి ధాన్య ద్రాక్షరస తైలముల మనవి ఆలకింపకగా అవి ఎవరు చేయు మనవి ఆలకించునని యెహోవా చెప్తున్నాడు?
12. పిమ్మట దానిని ఆకర్షించి అక్కడ దానితో ఏమి చేస్తానని యెహోవా చెప్తున్నాడు?
17. అడవి జంతువులు వాటిని భక్షించునట్లు వాటిని వేటివలె చేతునని యెహోవా సెలవిచ్చుచున్నాడు?

– కె. కిరణ్ కుమార్,
స్టాఫ్ ఆన్ ప్రొబేషన్,
మహబూబ్‌నగర్

# తాళ్ళూరి లీనా ఫ్రాంక్లిన్

## సేవ, ప్రేమ కలగలిసిన జీవితం

తాళ్ళూరి లీనా ఫ్రాంక్లిన్ గారు సెప్టెంబర్ 10, 1956న జి.ఇ. దేవదాస్ గారు మరియు విమలగారి దంపతులకు హైదరాబాద్‌లో జన్మించారు. ఆగస్టు 15, 1970న సికింద్రాబాద్‌లో జరిగిన యుఇయస్‌ఐ మీటింగ్‌లో ఆమె ప్రభువును తన వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించింది. లీనా అక్క భక్తిగల క్రైస్తవ కుటుంబంలో పెరిగింది.

### జీవితాన్ని మార్చిన సంఘటన



1982లో, లీనా అక్క, టి.బి.ఫ్రాంక్లిన్ గారిని వివాహం చేసుకున్నారు. కొంతకాలానికి వారు ఉద్యోగరీత్యా నల్లగొండ పట్టణానికి వచ్చారు. అక్కడ ఫ్రాంక్లిన్ అన్న కుటుంబం బాప్టిస్ట్ చర్చికి హాజరవుతూ, ఫ్రాంక్లిన్ అన్నా యూత్ డైరెక్టర్‌గా ఉండేవారు. 1984లో కుటుంబంగా మోటార్‌సైకిల్ మీద హైదరాబాద్‌కు వెళ్తుండగా ఘోరమైన ప్రమాదం జరిగింది. ప్రభువు కృపను బట్టి, ఫ్రాంక్లిన్ గారి కుటుంబం ప్రాణాలతో బయటపడ్డారు. ఈ సంఘటన తరువాత, వారు ప్రభువా మీ సేవకై మమ్మును వాడుకోమని ప్రార్థించారు.

### పరిచర్యకు పరిచయం

1984లో టి.రూజ్‌వెల్ట్ గారు, ఎ.ఎస్.ఐసక్ గారు, నాగేశ్వరరావు గారు విద్యార్థుల పరిచర్యను ఫ్రాంక్లిన్ గారి కుటుంబానికి పరిచయం చేశారు. ఆ సమయంలో సికింద్రాబాద్‌లోని వెస్లీ కళాశాలలో జరిగిన యుఇయస్‌ఐ-ఏపీ మొదటి ట్రైకాన్‌కు హాజరైనప్పుడు ఫ్రాంక్లిన్ గారి కుటుంబం విద్యార్థుల మధ్య పరిచర్య చేయుటకు అంకితం చేసుకున్నారు. ఆ విధంగా ఉద్యోగరీత్యా వెళ్ళిన నల్గొండ, కనిగిరి, హైదరాబాద్ మరియు ఇతర ప్రాంతాలలో బలమైన పరిచర్య చేశారు. అక్కడ వారు చాలా మందిని ప్రభువు వద్దకు నడిపించి, వారిని ఆత్మీయంగా బలపరిచారు.

### సేవా జీవితం

పరిచర్యలో లీనా అక్క కీలక పాత్ర పోషించడంతో పాటు టీచర్‌గా కూడా పనిచేశారు. పరిచర్యకు ఎంతగానో సహకరించారు. టి.బి.ఫ్రాంక్లిన్ అన్నా జిల్లా, రీజినల్ సెక్రటరీగా, యస్‌డిసి మెంబర్‌గా, ఏపి ఇజియఫ్ సెక్రటరీగా, యుఇయస్‌ఐ-ఏపీ ట్రెజరర్‌గా, సెక్రటరీగా, యుఇయస్‌ఐ-ఏపీకి, యుఇయస్‌ఐ-టియస్‌కు అధ్యక్షుడిగా వివిధ పదవులను నిర్వహించారు. ఆ సమయంలో, లీనా అక్క, అందించిన ప్రోత్సాహం మరువ లేనిది.

### ప్రేమ మరియు శ్రద్ధగల వ్యక్తి

లీనా అక్క ప్రేమగల భార్యగా, తల్లిగా మాత్రమే కాదు, ప్రేమగల సోదరి, స్నేహితురాలు కూడా. ఆమె కలుసుకున్న ప్రతి ఒక్కరి శ్రేయస్సు కోసం శ్రద్ధ వహించింది. అక్క ప్రశాంతమైన స్వభావం కలది, గొప్ప సలహాదారురాలు. లీనా అక్క ఎల్లప్పుడూ, విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించడమే కాకుండా, గొప్ప ఆతిథ్యం ఇచ్చిన ధన్యురాలు.

### రోల్ మోడల్

లీనా అక్క మంచి విశ్వాసురాలు మరియు మంచి సలహాలు ఇచ్చే ఘనురాలు. విశ్వాసంలో కొనసాగే విధముగా విద్యార్థులను, గ్రాడుయేట్స్‌ను ప్రోత్సహించింది. ఆమె పేద విద్యార్థుల పట్ల ప్రత్యేక ప్రేమ చూపించింది. లీనా అక్క మంచి ప్రార్థనాపరురాలు, ఆదర్శప్రాయమైన వ్యక్తి, ఇంటిని ఎంతో శుభ్రంగా, క్రమ పద్ధతిలో ఉంచుకునేది.


### పరిచర్యలో చురుకైన పాత్ర

లీనా అక్క సువార్త పట్ల భారం కలిగిన వ్యక్తి. ఇతరులకు దేవుని ప్రేమ సందేశాన్ని అందించడంలో చురుకుగా పాల్గొనేది. లీనా అక్క క్రీస్తుకు నమ్మకమైన మరియు గొప్ప అనుచరురాలు, ఎప్పుడూ గుర్తింపును, పదవులను కోరుకోలేదు. ఆమె మౌనానికి మారు పేరు, ఎల్లప్పుడూ నేర్చుకోవడానికి మరియు ఆత్మీయంగా ఎదగాలనే కోరిక కలిగినవారు.

### ఎ లైఫ్ రిమెంబర్డ్

తాళ్ళూరి లీనా ఫ్రాంక్లిన్ గారు డిసెంబర్ 25, 2023న ప్రభువుతో ఉండడానికి వెళ్ళారు. ఆమె ప్రేమ, సేవ మరియు విశ్వాసం ఎల్లప్పుడూ కొనియాడబడుతుంది. వారి ఏకైక కుమార్తె దెబోరా సంరక్షణ, ఆదరణ మరియు భవిష్యత్ కొరకు ప్రార్థన చేద్దాం.

– ఆదం కుమార్ కదురు, కోదాడ ఇజియఫ్



స్టూడెంట్ కార్నర్

# కీలక అంశాలు గుర్తుంచుకోవడంలో జ్ఞాపకశక్తి... దాని ప్రభావం

మారుతున్న కాలానికి అనుగుణంగా మనుషులు మారుతున్నారు. వారి జీవన ప్రమాణాలు మరియు పద్ధతులు మారుతున్నాయి. టెక్నాలజీ సైతం ఎంతో అభివృద్ధి చెందిన ఈ కాలంలో మనిషి జ్ఞాపకశక్తి మాత్రం నానాటికి తగ్గిపోతుంది. ఒకరిని సెల్‌ఫోన్ నెంబర్ అడిగితే సెల్‌ఫోన్‌లో చూసి చెప్తాను అనే పరిస్థితి వచ్చింది. ఒకప్పుడు బంధువులు మరియు స్నేహితుల ఫోన్ నెంబర్లు దాదాపుగా గుర్తుండేవి. కానీ ఇప్పుడు సొంత నంబర్లే గుర్తుపెట్టుకో లేని దీనస్థితికి వచ్చాము. ఎక్కువ గుర్తుపెట్టుకోలేక పోతున్నాము. ఏవి ఎక్కువగా జ్ఞాపకంలో ఉండట్లేదు.

మామూలుగా అయితే వయస్సు పెరిగే కొద్దీ లేదా ముసలి వయసులో జ్ఞాపకశక్తి కోల్పోయేవారు. కానీ ఇప్పుడు వయస్సుతో సంబంధం లేకుండా పాఠశాల వయస్సు ఉన్న పిల్లల నుంచి ఉద్యోగం చేసే పెద్దలందరి దాకా ఇదే సమస్య. కారణాలు చాలా ఉన్నప్పటికీ సోషల్ మీడియా ప్రధాన కారణం అని చెప్పొచ్చు.

నేడు విద్యార్థులు వారి పరీక్షల్లో ఫెయిల్ అవ్వడానికి పోటీ పరీక్షల్లో రాణించక పోవడానికి ప్రధాన కారణం జ్ఞాపకశక్తి లేకపోవడం. బాగా కష్టపడతారు కీలక అంశాలన్నీ అభ్యాసం చేస్తారు. చివరకు పరీక్షల్లో ఎందుకు ఫెయిల్ అయ్యారు అనంటే గుర్తుకు రాలేదు అని సమాధానం ఇస్తుంటారు. కొందరు పుట్టుకతోనే జ్ఞానవంతులుగా కనిపిస్తారు చిన్న వయసులో వారి జ్ఞానం జ్ఞాపకశక్తి చూసి ఆశ్చర్యపోతుంటాం. అలాంటి వారినే బాలమేధవి అంటారు. అయితే అందరూ బాల మేధావులు కాలేరు. అందరి జ్ఞాపకశక్తి ఎప్పుడూ సమానం కాదు.

పౌలు వ్రాసిన 2 కొరింథి 12:4-11 వచనాల ప్రకారం దేవుడు ఒక్కొక్కరికి ఒక్కోరకంగా తలాంతులు ఇస్తాడు. ఆ తలాంతులు ఏమిటో కనుకొని, జ్ఞాపకం చేసుకుని అభ్యాసం చేస్తే తప్ప దానిని వృద్ధి చేసుకోలేము. అలాగే ఈ జ్ఞాపక శక్తి కూడా. దేవుడిచ్చిన తలాంతే. దానికి నిరంతర అభ్యాసం అవసరం. ఒక్కొక్కరు వారు చేసే అభ్యాసాన్ని బట్టి వారిలో ఈ జ్ఞాపకశక్తి వృద్ధి చెందుతుంది. అందుకనే ఒకరి జ్ఞాపకశక్తిని మరొకరి జ్ఞాపకశక్తితో పోల్చలేము.

విద్యార్థులు వారి చదువులో రాణించాలన్న, ఉద్యోగులు వారి వృత్తిలో రాణించాలన్న పోటీపడి చదవాలి, నేర్చుకోవాలి, అభ్యాసం చేయాలి. ఏ మాత్రం అలసత్వం వహించినా గానీ అనుకున్నది సాధించలేము. అలాగే అనుకున్నట్లుగా రాణించలేము. ఈ పోటీ యుగంలో అన్ని విషయాల్లో రాణించటం, కీలక అంశాలు నేర్చుకోవడం అనేది చాలా ప్రాముఖ్యమైన విషయం. అయితే ఇది జరగడానికి మన జ్ఞాపక శక్తిని నానాటికి మెరుగుపరుచుకోవాలి.

### జ్ఞాపకశక్తి

ఏదైనా విన్నదానిని గాని చూసిన దానిని గాని

లేదా చదివిన దానిని ఎక్కువ కాలం జ్ఞాపకంలో ఉంచుకోవడమే జ్ఞాపకశక్తి. ఇది ప్రతి ఒక్కరు అభ్యాసం నేర్చుకునే నిరంతర ప్రక్రియ.

### కీలక అంశాలు నేర్చుకోవడంలో జ్ఞాపకశక్తి పాత్ర

విద్యార్థి నేర్చుకునే విషయాలు చదివి బట్టీకొడితే ఎక్కువ కాలం గుర్తు ఉండదు. నేర్చుకొని జ్ఞాపకం పెట్టుకోవాలి. వాటిని నిజ జీవితంలో ఎలా వాడాలో అర్థం చేసుకోవాలి. పై తరగతులకు వెళ్లే కొద్దీ క్రింది తరగతిలో నేర్చుకున్న జ్ఞానం మరియు కీల క అంశాలు జ్ఞప్తికి తెచ్చుకుంటూ ముందుకెళ్లాలి. అప్పుడే ఆ విద్యార్థి తన చదువులో రాణించగలడు. ఉదాహరణకు ఒక వ్యక్తికి వివిధ రకాల పది పదాలు చెప్పి తిరిగి చెప్పమంటే వాటిలో 5 లేదా 6 పదాల వరకు మాత్రమే చెప్పగలరు. అవే పది పదాలను బొమ్మలతో సహా చూపిస్తూ తిరిగి అడిగితే దాదాపుగా అన్నింటినీ చెప్పగలరు. మనం చదివింది గుర్తు పెట్టుకోవడానికి రెండు పద్ధతులు ఉపయోగిస్తాము 1. Verbal Memory (అనగా వినడం ద్వారా నేర్చుకోవడం) 2. Visual Memory (చూడడం ద్వారా నేర్చుకోవడం). అయితే చదివింది ఒక కథలా లేదా ఒక సన్నివేశంలా చిత్రీకరించి గుర్తుపెట్టుకోగలిగితే అది ఎక్కువ కాలం జ్ఞప్తికి ఉంటుంది.

### దీర్ఘకాలిక అభ్యసనానికి సమర్థవంతమైన జ్ఞాపకశక్తి పద్ధతులు

#### 1.సమయాన్ని పాటించటం

ఒక పనిని ఎప్పుడు చేయాలో, తగిన సమయంలో ఎలా చేయాలో తగిన ప్రణాళిక చాలా అవసరం. నిత్యం మన మనసులో జ్ఞాపకం ఉండాల్సిన ఒక వచనం ఎఫెసి 5:15. రోజులు బాగా లేవు కాబట్టి సమయం పోనియకుండా సద్వినియోగం చేసుకోవాలి. సాధారణంగా మన అనుదిన దీర్ఘకాలిక అభ్యాసనాలు అనగా మౌన ధ్యాన సమయం ప్రార్థన మరియు వాక్య ధ్యానం. వీటిని పక్క జ్ఞాపకం చేసుకుంటాము, తప్పకుండా ఆచరిస్తాం. ఎందుకంటే, ఆచరించకపోతే మన ఆత్మీయ జీవితం బలహీనపడుతుంది. అందుకని ఏ పని ఎప్పుడు ఎలా చేయాలో అలా చేయడానికి అనగా దీర్ఘకాలిక అభ్యసనానికి సమయం పాటించటం చాలా ముఖ్యం

#### 2.పనిమీద ధ్యాస కలిగి ఉండడం

స్వామి వివేకానందుని మాటల్లో "arise awake stop not till reach out the goal" మనకు బాగా తెలిసిన సామెత గనుక పరధ్యానంతో గాక చేసే పని మీద ఎంచుకున్న గమ్యం మీద ధ్యాస ఉంచుతూ ముందుకు వెళ్లాలి. ఉదాహరణకు, మాథ్స్ సబ్జెక్టు ప్రాక్టీస్ చేస్తున్న విద్యార్థి మరో పక్క సైన్స్ సబ్జెక్టును కూడా ప్రాక్టీస్ చేస్తే ఏది సరిగ్గా నేర్చుకోలేడు గనుక ఏదైనా ఒక దాని మీద ధ్యాస కలిగి అభ్యసనం చేయడం మంచిది. అలాగే మొబైల్‌లో చాట్ చేస్తూ లేదా టీవీ చూస్తూ ఏది చదివిన మనకు ఏది గుర్తు ఉండదు కాబట్టి మన ధ్యాస, పని మీదే ఉండాలన్న విషయాన్ని జ్ఞాపకం చేసుకోవాలి.

### జ్ఞాపకశక్తి తగ్గడానికి గల కారణాలు

#### 1.భౌతిక కారకాలు

సెల్‌ఫోన్, టీవీ, చెడు స్నేహం, చెడ్డ సంబంధాలు మొదలగు వాటి విషయంలో చాలామంది జాగ్రత్తపడరు. మనకు తెలుసు సెల్‌ఫోన్ గాని టీవీ గాని ఎక్కువగా చూస్తే మన మెమరీ కోల్పోతాం అని తెలిసినా చూస్తాం. చెడు స్నేహంతో చెడు అలవాట్లు పెరుగుతాయి అని తెలుసు అయినా చేస్తాం. కాబట్టి వీటి విషయంలో మనం జాగ్రత్త పడకపోతే జ్ఞాపకశక్తి వృద్ధి కాదు.

#### 2.అంతరంగ కారకాలు

జ్ఞాపకశక్తి కోల్పోయేటట్టు చేసేవి ఇంకా బద్ధకం, నిర్లక్ష్యం, సోమరితనం, చెడ్డ అలవాట్లు మరియు చెడు ఆలోచనలు. బద్ధకం వల్ల పని వాయిదా పడుతుంది. నిర్లక్ష్యం వల్ల నష్టం జరుగుతుంది. సోమరితనం వల్ల దరిద్రం వస్తుంది. చెడు అలవాట్ల వలన ఆరోగ్యం పాడైపోతుంది. చెడు ఆలోచనల వలన మనసు పాడైపోతుంది. తద్వారా జ్ఞాపకశక్తి కోల్పోతాము వీటికి దూరంగా ఉండడం మంచిది (సామెతలు 6వ అధ్యాయం).

### క్లిష్టమైన అంశాలను సులభంగా అర్థం చేసుకునే పద్ధతులు

#### 1.ఒత్తిడికి దూరంగా ఉండటం

క్లిష్టమైన విషయాలు లేదా అర్థం కాని వాటిని చదివేటప్పుడు సహజంగా ఒత్తిడికి గురవుతాము. ఈ సమయంలో దేవుడే మనకు సహాయకుడు కాబట్టి దేనిని గూర్చి చింత పడకుండా ప్రతిదీ ఆయనే చూసుకుంటాడు అన్న భరోసా మనకుంటే ఒత్తిడి జయించి ఎంత కష్టమైనా విషయమైనా తేలికగా నేర్చుకోవచ్చు అర్థం చేసుకోవచ్చు.

#### 2.నిపుణుల సలహా తీసుకోవడం

పెద్దపెద్ద అంశాలు చదివేటప్పుడు ఒకేసారి అన్నిటిని నేర్చుకోలేము. కాబట్టి, వాటిని చిన్నచిన్న భాగాలుగా విభజించి రాసుకొని అభ్యాసం చేయాలి. క్లిష్టమైన విషయాలను ఒకే దగ్గర రాసుకొని క్రోడీకరించి తగిన వనరుల సహాయం లేదా నిపుణుల సహాయంతో నేర్చుకోవడం అలవాటు చేసుకోవాలి. అర్థం కాని వాటిని నిపుణుల సహాయంతో నేర్చుకోవడం మంచి అభ్యసన పద్ధతి. (సామెతలు 11వ అధ్యాయము).

#### 3. ఇష్టంగా చదవడం

నేర్చుకునే అంశం ఏదైనా అది అత్యంత కష్టమైనదైన



మన మెదడును కొత్త విషయాలు నేర్చుకోవడంలో బిజీ చేయగలిగితే ఎన్నో విషయాలు మనం నేర్చుకోవచ్చు.

ఇష్టంగా నేర్చుకోవడం అలవాటు చేసుకుంటే ఖచ్చితంగా నేర్చుకోగలం. క్లిష్టమైన విషయాలు నేర్చుకోవడం లేదా వదిలేయడం అంతా మన ఇష్టం పైనే ఆధారపడి ఉంటుంది. కాబట్టి నేర్చుకునే విషయంపై శ్రద్ధ పెట్టి ఇష్టంతో చదివితే ఏదైనా సులభంగా నేర్చుకోవచ్చు.

**జ్ఞాపకశక్తి మెరుగుపరుచుకోవడానికి ఆచరణాత్మక పద్ధతులు**

**1.ఆరోగ్యం జాగ్రత్తగా కాపాడుకోవడం**

ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు. ఆరోగ్యం సరిగా లేకపోతే ఏ పని సరిగా చేయలేము. మన మెదడు చురుకుగా పనిచేయదు గనుక సరైన ఆహారపు అలవాట్లు కలిగి సరిపడ నిద్ర ఉంటే ఎల్లప్పుడూ మన మెదడు చురుకుగా ఉండి నేర్చుకునే అంశం జ్ఞాపకంలో ఉంటుంది.

**2.పని మీదే ధ్యాస కలిగి ఉండడం**

రోజుకు దేవుడు ఇచ్చిన 24 గంటల్లో ప్రతి ఘంటా ప్రాముఖ్యమే. ప్రతి నిమిషం విలువైనదే. కాబట్టి ఏ పని ఎప్పుడూ ఎలా చేయాలో ఒక ప్రణాళిక వేసుకొని ఆ ప్రకారంగా మనం చేయాల్సిన పనిమీద ధ్యాస ఉంచితే కచ్చితంగా జ్ఞాపకశక్తి అభివృద్ధి చెందుతుంది. సమస్య ఏమిటంటే మనం ఒకేసారి రెండు లేదా మూడు పనులు చేస్తుంటాం. గనుక ఏదీ సరిగా గుర్తుపెట్టు కోలేకపోతున్నాము. కాబట్టి ఒకే సమయంలో ఒకే పని లేదా ఒక దాని తర్వాత మరొకటి చేసుకోవాలి.

**3.తోటి వారితో కలిసి పనిచేయడం**

మనిషి సంఘజీవి. గనుక సమాజంతో కచ్చితంగా మంచి సంబంధం కలిగి జీవించాలి. విశ్వాసులైన మనం వారితో స్నేహించాలి. కలిసి పనిచేయాలి. బంధువులు లేదా సహవాసంలోని వారితోనే కాకుండా ఇతరులతో కలిసి పనిచేయడం ద్వారా మానసిక ఉల్లాసం ఆనందం కలుగుతుంది. ఇది జ్ఞాపకశక్తికి ఎంతో తోడ్పాటును అందిస్తుంది ఎందుకంటే వివిధ రకాల వ్యక్తులతో కలిసి పని చేసేటప్పుడు నాలెడ్జ్ షేరింగ్ జరుగుతుంది.

**4.నిరంతరం స్వీయ పరిశీలన చేసుకోవడం**

మనం నేర్చుకునే అనేక విషయాలు జీవితంలో గుర్తుండాలని చాలామంది డైరీలు రాస్తుంటారు. ఏ రోజు విషయాలు ఆ రోజు రాస్తూ తిరిగి వాటిని చదివినప్పుడల్లా మనమేమిటో అది తెలియజేస్తుంది. అలాగే జ్ఞాపక శక్తిని మెరుగుపరుచుకోవడం కోసం నిరంతరం స్వీయ పరిశీలన చేసుకోవాలి. ప్రతి పాఠ్యపుస్తకంలో ప్రతి పాఠం చివరన మనమేమి నేర్చుకున్నాం అని ఉంటుంది. ఇలా నేర్చుకున్న విషయాలను తిరిగి జ్ఞప్తికి తెచ్చుకోవడం అనేది చాలా ప్రాముఖ్యమైనది.

**5.కొత్త విషయాలు నేర్చుకోవడానికి ఆసక్తి చూపడం**

మనం ప్రతిరోజు ఏదో ఒక కొత్త విషయం నేర్చుకుంటూ ఉండాలి. ఇష్టంతో నేర్చుకునే విషయాలు తప్పక గుర్తుంటాయి. మన మెదడును కొత్త విషయాలు నేర్చుకోవడంలో బిజీ చేయగలిగితే ఎన్నో విషయాలు మనం నేర్చుకోవచ్చు. ఏదైనా ఆసక్తితో సంతోషంతో ఉత్సాహంగా నేర్చుకోవాలి. మనం నింపబడితేనే ఇతరులను నింపగలం. ఇన్ఫ్లో ఉంటేనే అవుట్ ఫ్లో ఉంటుంది. ఇలా నేర్చుకున్న విషయాలు సందర్భానుసారంగా ఇతరులకు చెప్పడం లేదా పంచుకుంటే తప్పక మన జ్ఞాపకశక్తి అభివృద్ధి చెందుతుంది.

**ముగింపు**

రాజైన దావీదు బైబిల్‌లో అన్ని కీర్తనలు ఎలా వ్రాయగలిగాడు? అపోస్తులుడైన పౌలు అన్ని సంఘాలకు పత్రికలు ఎలా రాయగలిగాడు? అనేక సిద్ధాంతాలు ఎలా బోధించగలిగాడు? మోషే దేవుని ధర్మశాస్త్రాన్ని అంత బాగా ఎలా వ్రాయగలిగాడు? వీరంతా ఎలా గుర్తు పెట్టుకోగలిగారు? ఈ ముగ్గురి భక్తుల జీవితాల గురించి ఆలోచిస్తే మనకు ఆశ్చర్యం కలగక మానదు. అంత గొప్ప జ్ఞాపకశక్తి దేవుడు వీరికి ఇచ్చాడు. సంపూర్ణంగా వారు దేవుని మీద ఆధారపడ్డారు కాబట్టి అది వారికి సొంతమైంది.

నేడు ఆ దేవునితోనే మనం సహవాసం చేస్తూ ప్రార్థన చేస్తున్నాం. మరి మన పరిస్థితి, మనకున్న జ్ఞాపకశక్తి ఎలా ఉందో ఒకసారి పరిశీలించుకుందాం. మనం కూడా ప్రభువుపై ఆధారపడుతూ, ఈ జ్ఞాపక శక్తిని నానాటికి వృద్ధి చేసుకోవాలి. ఎందుకంటే ఒక విశ్వాసిగా అనగా విద్యార్థిగా చదువుల్లో, కుటుంబంలో, సంఘంలో, సమాజంలో ఎన్నో చోట్ల రాణించాల్సిన అవసరం ఉంది. సువార్త చెప్పేటప్పుడు, వాక్యం బోధించేటప్పుడు జ్ఞాపకశక్తి చాలా అవసరం. ఎక్కడ ఏ మాత్రం నిర్లక్ష్యం వహించిన మనం యిబ్బంది పడుతాము లేదా కచ్చితంగా సాక్ష్యం కోల్పోతాము. గనుక దేవుడిచ్చిన ఈ జ్ఞాపకశక్తిని నిరంతరం అభ్యసనం చేస్తూ, తద్వారా కీలక అంశాలపై పట్టు సాధిస్తూ మన జీవితంలో రాణిస్తూ ప్రభువును మహిమ పరుద్దాం. ఆమెన్!.

**– డి.రాము, కాటారం**



# మీడియా మేనేజ్‌మెంట్

సోషల్ మీడియా నిస్సందేహంగా మనం కమ్యూనికేట్ చేసే, ఇతరులతో సంభాషించే విధానాన్ని విప్లవాత్మకంగా మార్చింది. ఇది ఇతరులతో క్షణాల్లో సమాచారాన్ని పంచుకోవడానికి, కొత్త విషయాలను తెలుసుకోవడానికి, సబ్జెక్ట్స్, టెక్నిక్స్ నేర్చుకోవడానికి, అలాగే ఒక పదానికి అర్థం తెలుసుకోవడం నుండి ప్రొఫెషనల్ కోర్స్ నేర్చుకునే వరకు, మన ఎమోషన్స్‌ను వ్యక్తీకరించడానికి మరియు ప్రపంచంతో కనెక్ట్ అవ్వడానికి సహాయం చేస్తుంది. అయితే, మిగతా వాటిలాగే సోషల్ మీడియాను ఉపయోగించడం వల్ల లాభాలు, నష్టాలు కూడా ఉన్నాయి.

### సోషల్ మీడియా యొక్క చీకటి కోణం

**1. పొంచి ఉన్న ఆపద**

కొంతమంది ఇతరులకు హాని కలిగించడానికి సోషల్ మీడియాను ఉపయోగించుకుంటారు. ఇతరుల ముఖాన్ని మార్చడానికి లేదా అనుమతి లేకుండా వారి ఫోటోలను ముఖ్యంగా అమ్మాయిల ఫోటోలను మార్ఫ్ చేయడానికి డీప్‌ఫేక్ లాంటి కృత్రిమ మేధస్సును ఉపయోగిస్తున్నారు. ఇంకా చెప్పాలంటే సోషల్ మీడియాలో పర్సనల్ ఇన్ఫర్మేషన్ అందరికి అందుబాటులో ఉంచడం వల్ల ఎన్నో సమస్యలు ఎదుర్కోవడం, కొన్ని యాప్స్, లింక్స్, గేమ్స్ ద్వారా మనీ పోగొట్టుకోవడం, అనవసరమైన స్నేహాలు చేసి మోసపోవడం, పోర్నోగ్రఫీ లాంటి చెడు అలవాట్లకు బానిసలవ్వడం జరుగుతుంది. ఈ కారణాల వల్ల ఎంతో మంది విద్యార్థులు పెట్టుకున్న, ఎంచుకున్న లక్ష్యాలను చేరుకోలేకపోతున్నారు.

**2. సమయం వృథా**

సోషల్ మీడియా వ్యసనంగా మారి సమయాన్ని కోల్పోయేలా చేస్తుంది. వాట్సాప్ మెసేజ్‌లు, స్టేటస్‌లు చూడడం, ఇన్‌స్టాగ్రామ్ మరియు యూట్యూబ్‌లలో నచ్చిన కంటెంట్‌ని చూడడానికి తరచుగా గంటలు గడుపుతూ ఎంజాయ్ చేస్తుంటాం. దీని వల్ల ప్రాముఖ్యమైన పనులను వాయిదా వేయడం, చదువుపై ఆసక్తి తగ్గి బోర్ అన్పించడం లేదా స్నేహితులు, కుటుంబ సభ్యులతో సమయం గడపడం వంటి మరింత ముఖ్యమైన విషయాల నుండి మన దృష్టిని మరల్చుతుంది.

**3. ఆరోగ్య సమస్యలు**

సోషల్ మీడియాలో ఎక్కువ సమయం గడపడం వల్ల మన ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. దీనివల్ల సోమరితనం, దృష్టి మందగించడం, తలనొప్పి వంటి శారీరక సమస్యలకు దారితీస్తుంది.

### సోషల్ మీడియాను తెలివిగా ఉపయోగించాలి

సోషల్ మీడియా దాని ప్రతికూలతలను కలిగి ఉన్నప్పటికీ, మనం దానిని బాధ్యతాయుతంగా ఉపయోగించాలి. అందుకు కొన్ని ముఖ్యమైన విషయాలను గమనిద్దాం:

#### 1. సమయాన్ని పరిమితం చేయాలి

సోషల్ మీడియాలో తక్కువ సమయం గడపాలి. ఫోన్‌ని నిరంతరం మేసజ్‌లు, స్టేటస్‌లు చెక్ చేయడానికి బదులుగా, స్టడీస్, ఆత్మీయ, వ్యక్తిగత పురోగతికి సంబంధించిన పుస్తకాలను చదవడం లేదా అభిరుచికి తగ్గట్టుగా ఇతర కార్యకలాపాల పై దృష్టి పెట్టాలి.

#### 2. షేర్ చేసే ఇన్ఫర్మేషన్ పట్ల జాగ్రత వహించాలి

సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారం లేదా ఫోటోలను పోస్ట్ చేయకూడదు. ప్రత్యేకించి ఔటింగ్‌లు, ఇంట్లో ఫంక్షన్స్, పుట్టిన రోజు ఫోటోలు, విడియోలు వంటి విషయంలో జాగ్రత్తగా ఉంచడం మంచిది.

#### 3. వీక్షించే కంటెంట్ విషయంలో నియంత్రణ అవసరం

యూట్యూబ్ ఓపెన్ చేయగానే లేటెస్ట్ అప్‌లోడ్స్, న్యూస్ మన ప్రివియస్ హిస్టరీని ఆధారం చేసుకుని కనిపిస్తూ ఉంటాయి. అవన్ని మనం వీక్షించాల్సిన అవసరం లేదు. ఇక యూట్యూబ్‌లో వచ్చే షార్ట్స్ గురించి చెప్పాల్సిన అవసరం లేదు. వాటి వల్ల మన సమయం వృద్ధా అవ్వడంతో పాటు, మన



ఆలోచనలు కూడా చెడిపోతాయి. షార్ట్స్‌లో వచ్చే కంటెంట్‌ను మనం నియంత్రించలేం కాబట్టి మన మెదడుకు నెగెటివ్ ఫీడింగ్ కూడా ఆటోమేటిక్‌గా వెళ్లిపోతుంది.

స్మార్ట్ ఫోన్‌లోని 'డిజిటల్ వెల్‌బీయింగ్ మరియు పేరంటల్ కంట్రోల్' సెట్టింగ్ ద్వారా వివిధ యాప్స్‌ని వినియోగ సమయాన్ని నియంత్రించవచ్చు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ మొదలగు వాటిల్లో ఉన్న ప్రైవసీ సెట్టింగ్స్‌ని ఉపయోగించడం ద్వారా మన వ్యక్తిగత సమాచారాన్ని తెలిసిన వారికి మాత్రమే అందుబాటులో ఉంటుంది. అందరి వాట్సాప్ స్టేటస్‌లను వీక్షించవలసిన అవసరం లేదు. మ్యూట్ కూడా చేయవచ్చు.

యూట్యూబ్‌లో 'రిస్ట్రిక్షన్ మోడ్' ఆన్ చేయడం ద్వారా అనవసరమైనవి వీక్షించకుండా చెయ్యవచ్చు. 'డూ నాట్ రికెమెండ్ దిస్ ఛానెల్', నాట్ ఇంట్రెస్టెడ్' అనే ఆప్షన్స్‌ను ఉపయోగించి మనం వీక్షించే వాటిని నియంత్రించవచ్చు. వీటన్నిటికంటే ముఖ్యంగా స్వీయ నియంత్రణతో మీడియాకు దూరంగా ఉండాలి.

#### 4. విలువలకు కట్టుబడి ఉండాలి

వెబ్ సిరీస్, ప్రాంక్స్‌ని ఎంజాయ్ చేయడం, ఫేస్‌బుక్, నెట్‌ఫ్లిక్స్, ఇన్‌స్టాగ్రామ్ ఫాలో అవ్వడం, ఇలా చెప్పాలంటే అన్ని మీడియా ప్లాట్‌ఫామ్స్ వల్ల మన లక్ష్యాలు, ఆత్మీయ విలువలు నుండి ప్రక్కకు మళ్ళే అవకాశముంది. కాబట్టి, నిర్దిష్ట సమయమును మాత్రమే కేటాయించాలి. అవి మన లక్ష్యాలు, విలువలును ప్రభావితం చేయనియ్యకూడదు. అలా చేయకపోతే, సోషల్ మీడియా దుష్ప్రభావం వల్ల అలవాటైన చెడు లక్షణాలను బట్టి ప్రమాణాలలో రాజీపడతాం. ఇంకా మన సంబంధాలలో పవిత్రత కరువై దేవునికి, సహవాసానికి, కుటుంబానికి, స్నేహితులకు దూరమవుతాం.

### ముగింపు

సోషల్ మీడియాను తెలివిగా ఉపయోగించినట్లయితే ఒక శక్తివంతమైన సాధనం. వ్యక్తిగత పరిమితులను ఏర్పరచు కోవడం, మార్గనిర్దేశం కలిగియుండడం ద్వారా మన విలువలకు కట్టుబడి సోషల్ మీడియా వలలో పడకుండా మనం దాని ప్రయోజనాలను ఆస్వాదించవచ్చు. దేవుని బిడ్డలంగా, మనం ఆన్‌లైన్‌లో గడిపే సమయం కూడా మన సాక్ష్యంలో భాగమేనని గుర్తుంచుకోవాలి.

ఒకవేళ సోషల్ మీడియాను ఎక్కువగా వినియోగిస్తూ ఇబ్బంది పడుతుంటే, ప్రార్థన చేసుకోవడం, సరియైన కౌన్సిలింగ్ తీసుకోవడం, వ్యక్తిగత పరిమితులను ఏర్పరచుకోవడం ద్వారా మీడియాను సరిగ్గా వినియోగించవచ్చు.

**– ప్రవళిక ప్రతాప్, కోటి జోన్, హైదరాబాద్**

ప్రియమైన **యుఇయస్ఐ-టియస్** కుటుంబ సభ్యులకు ప్రభుక్రీస్తు నామంలో శుభములు.

"ఆ సమయమున యెరూషలేమునుండి శాస్త్రులును పరిసయ్యులును యేసునొద్దకు వచ్చి నీ శిష్యులు చేతులు కడుగుకొనకుండ భోజనముచేయుచున్నారే, వారెందు నిమిత్తము పెద్దల పారంపర్యాచారమును అతిక్రమించుచున్నారని అడిగిరి. అందుకాయన – మీరును మీపారంపర్యాచారము నిమిత్తమై దేవుని ఆజ్ఞను ఎందుకు అతిక్రమించుచున్నారు? – తలిదండ్రులను ఘనపరచుమనియు, తండ్రినైనను తల్లినైనను దూషించువాడు తప్పక మరణము పొందవలెననియు దేవుడు సెలవిచ్చెను. మీరైతే – ఒకడు తన తండ్రినైనను తల్లినైనను చూచి నావలన నీకేది ప్రయోజనమగునో అది దేవార్పితమని చెప్పినయెడల అతడు తన తండ్రినైనను తల్లినైనను ఘనపరచనక్కరలేదని చెప్పుచున్నారు. మీరు మీ పారంపర్యాచారము నిమిత్తమై దేవుని వాక్యమును నిరర్థకము చేయుచున్నారు. వేషధారులారా – ఈ ప్రజలు తమ పెదవులతో నన్ను ఘనపరచుదురు గాని వారి హృదయము నాకు దూరముగా ఉన్నది; మనుష్యులు కల్పించిన పద్ధతులు దైవోపదేశములని బోధించుచు వారు నన్ను వ్యర్థముగా ఆరాధించుచున్నారు" (మత్తయి 15:1-9). శాస్త్రులు, పరిసయ్యులు ధర్మశాస్త్రములో జ్ఞానములో ప్రవీణులు, కేవలము అక్షరార్థ అవగాహన ఉంది గాని ఆత్మానుసార అవగాహన శూన్యం. అందువలన వారి ప్రాధాన్యం మనుష్యులు కల్పించిన పద్ధతులే కానీ దేవుని మాటల మీద శ్రద్ధ చూపలేదు. వారి మనసంతా మానవ కల్పితాలతో నిండి పోయింది. మానవ కల్పితాలు వారికి విగ్రహాలుగా ఉన్నవి. వారు క్రీస్తు ప్రభువుకు శారీరకంగా దగ్గరగా ఉన్నారు కానీ హృదయము దేవునికి దూరముగా ఉన్నది. దేవుని మాటలు నీకు ప్రాధాన్యమేనా? దేవుని మాటలు నీలో ప్రవేశించకుండా ఆచారాలు అడ్డుకుంటున్నాయా? ఈ నూతన సంవత్సరములో మనుషులు కలిపించిన సంప్రదాయాలను మించి దేవుని వాక్యం మన హృదయాలలో ప్రాధాన్యత పొందును గాక!! మీ అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు ... దేవుడు మనలను మెండుగా దీవించును గాక.

**స్తుతించండి**

1. స్టాఫ్‌కు సకాలంలో 100% జీతములు ఇవ్వగలిన దానిని బట్టి
2. డిసెంబర్ మాసంలో స్టాఫ్‌కు క్రిస్మస్ కానుక ఇవ్వగలిగిన దానిని బట్టి
3. నవంబర్ మాసంలో వచ్చిన లోటు రూ.53,712/- తీర్చబడినందున


ఇట్లు
క్రీస్తులో మీ సహోదరుడు
సురేష్ అర్జా

**ప్రార్థించండి**

1. స్టడీ సెంటర్లో సెప్టిక్ ట్యాంక్ నిర్మాణానికి అయిన ఖర్చుకు ఇంకా కావలసిన రూ 3.0 లక్షల కొరకు
2. పెరిగిన 13 శాతం బడ్జెట్‌కు అనుగుణంగా అన్ని ఇజియఫ్స్ కాంట్రిబ్యూషన్స్‌ను పెంచులాగున
3. ట్రైకాన్ 2023 డెఫిసిట్ రూ 3.8 లక్షల కొరకు

| UESI - TS MONTHLY REQUIREMENT - Rs.11 Lacs. | | | |
|---|---|---|---|
| Dec-23 | | | |
| **RECEIPTS** | **Rs.** | **PAYMENTS** | **Rs.** |
| General Contribution | 9,17,481.00 | Field Staff Salary | 4,19,603.62 |
| | | Field Staff Reimbursement (HRA,MA,TA) | 1,16,787.00 |
| | | Office Staff Salaries | 72,483.78 |
| | | Office Staff Reimbursement (HRA,MA,TA) | 30,307.00 |
| | | MUT | 6,400.00 |
| | | UESI | 25,000.00 |
| | | NEGF | 3,000.00 |
| | - | Bihar State Support | 16,000.00 |
| | | Jharkhand State Support | 8,000.00 |
| | | Panjab State Support | 10,000.00 |
| | | Gratuity Fund | 19,333.00 |
| | | Subsidy to VV | 10,000.00 |
| | | Repairs & Maintenance | 31,825.32 |
| | | Previous Deficit | 53,712.56 |
| | | Staff Welfare | 95,028.72 |
| **Total** | **9,17,481.00** | **Total** | **9,17,481.00** |
| **OTHER FUNDS** | | | |
| **RECEIPTS** | **Rs.** | **PAYMENTS** | **Rs.** |
| UESI (Support from EGF's) | 2,30,200.00 | UESI | 2,30,200.00 |
| | | | |
| **Christmas Gift ( R )** | **2,84,300.00** | **Christmas Gift (P)** | **2,67,000.00** |

# ఎంత మనోహరం!



నూతన ఆధ్యాత్మిక తీర్మానాలతో

తనువులో అణువణువూ దేవునికి ప్రతిష్ఠిస్తూ

నరనరాల్లో దైవోద్దేశాల్ని నింపుకొని

సందిగ్ధం లేని వాక్యజ్ఞానాన్ని పొంది

వరాలను వాడటంలో వర్ధిల్లుతూ, విజయో-

త్సవంతో దైవాజ్ఞల మార్గంలో పరిగెడుతూ

రక్షకుడైన యేసు నామంలోనే రక్షణనే

శుభ వర్తమానాన్ని ప్రకటిస్తూ

భారంతో దేవుని రాజ్యాన్నీ నీతినీ వెదకే

కాంతివంతమైన క్రీస్తు శిష్యునిగా

క్షణభంగుర జీవితంలో ప్రతిక్షణం ప్రభుని సేవలో

లుసిఫెర్ క్రియల్ని అధిగమిస్తూ లోకరక్షకుణ్ణి ఘనపరిచే జీవితం.

- ఎస్. ఈశ్వర్
ఆర్కిటెక్ట్, మెహదీపట్నం

Edited Printed and Published by Mr. Dasari Rajesh for UESI Publication Trust, Telangana Branch
H. No: 6 - 68/36, Jangampet Village, Jinnaram Mandal, Sangareddy District, Pin-502319
Printed at SRI RR Offset printers, Azamabad, Hyderabad.

(For Private Circulation) Only)